తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 161 ఆదివారం 14 - 07 - 2024 పేజీలు : 08 వెల : 5




# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : ప్రతీ పేదవాడి బిడ్డ గొప్పగా చదవాలని ఆనాడు వైఎస్సార్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిర్ణయం తీసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విధానాలను వివరించాలనే ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. పలు రకాల పరిస్థితుల్లో ప్రాధాన్యతలు మారి.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయని చెప్పారు.జేఎన్టీయూలో క్వాలిటీ ఇంజినీరింగ్ ఎడ్యుకేషన్‌పై ఈరోజు(శనివారం) ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పాత బకాయిలపై ఎలా ముందుకెళ్లాలనే అంశాన్ని పరిష్కరించే బాధ్యత మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగిస్తున్నామని తెలిపారు. ఈ అకాడమిక్ ఇయర్ నుంచి ఆన్ టైమ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించేందుకు ప్రయత్నిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.

**ఇంజనీరింగ్ కాలేజీలు అలా చేయొద్దు..**

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఎలాంటి అనుమానం అక్కర్లేదని అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్‌పై త్రిముఖ వ్యూహంతో తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని వ్యాఖ్యానించారు. దేశంలో, ప్రపంచంలో గొప్ప నిర్మాణాలన్నీ ఇంజనీర్లు సృష్టించినవేనని అన్నారు. మానవనిర్మిత అద్భుతాలన్నీ ఇంజనీర్లు ఆవిష్కరించినవేనని గుర్తుచేశారు. ఇంజనీరింగ్ కాలేజీలు నిరుద్యోగులను ఉత్పత్తి చేసే కర్మాగారంగా మారకూడదని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి దేశ భవిష్యత్తును

2లో

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి



- పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలి
- సమాజంలో పెడధోరణులకు టెక్నాలజీ కూడా ఓ కారణం
- స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించాలి.. మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎవరికి వారు సీరియస్‌గా దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జేఎన్టీయూలో స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. సమాజంలో ఉండే సమస్యలను మనమే గుర్తించి పరిష్కరించుకుంటే దుష్ఫలితాలను నివారించుకోవచ్చు అని సీఎం తెలిపారు. సమాజంలో పెడధోరణులకు టెక్నాలజీ కూడా ఓ కారణంగా మారింది. పిల్లలను మొబైల్

2లో

## ఆధునీకరణతో పూర్తి కావచ్చిన చర్లపల్లి రైల్వే స్టేషన్

### ఫోటోలు షేర్ చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : చర్లపల్లి రైల్వే స్టేషన్ ఆధునీకరణకు నోచుకుంది. దీంతో ఇక సికింద్రాబాద్‌పై ఒత్తిడి తగ్గనుంది. ఈ క్రమంలో జంట నగరవాసులకు త్వరలో మరో రైల్వేస్టేషన్ అందుబాటులోకి రాబోతోంది. చర్లపల్లి రైల్వే టర్మినల్ ఆధునీకరణ పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. ఎన్నికలకు ముందే ప్రారంభం కావాల్సిన ఈ స్టేషన్.. త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. ఈనేపథ్యంలో చర్లపల్లి

2లో



### 35 లక్షల విలువైన క్వింటాలన్నర

## గంజాయి పట్టివేత

నల్లగొండ,జూలై13 తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో రూ. 35 లక్షల విలువ గల 1 క్వింటాల్నర గంజాయిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూనవత్ జగన్ అనే వ్యక్తి ని అరెస్ట్ చేశామని చెప్పారు. రెండు కార్లు స్వాదీనం చేసుకున్నామన్నారు. మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారని తెలిపారు. నూనావత్ మంచ్యా నాయక్, ఆంగోతు నాగరాజు,బాణోతు సాయి,

2లో

### రద్దీకి అనుగుణంగా

## బస్సుల సంఖ్య

- ప్రతి జిల్లాకు ఇక ఎసి బస్సు సర్వీసులు
- నల్లగొండలో బస్ సర్వీసులు ప్రారంభించిన పొన్నం

నల్గొండ, తెలంగాణ ముచ్చట్లు : రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన బస్సులను ప్రారంభించారు. నల్గొండ-హైదరాబాద్ మధ్య నాన్‌స్టాప్ ఏసీ, 3 డీలక్స్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కొత్తగా 1000 బస్సులు కొన్నామని, మరో 1500 బస్సులకు ఆర్డర్ ఇచ్చినట్లు చెప్పారు. దసరా లోపు నల్గొండ జిల్లాకు 30 ఎక్స్‌ప్రెస్, 30 లగ్జరీ బస్సులు ఇస్తామని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం డీఏ





ఇచ్చామన్నారు. రూ.280 కోట్ల బకాయిల్లో రూ.80 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. మిగిలిన రూ.200 కోట్లను

2లో

## హైదరాబాద్‌లో రెచ్చిపోతున్న రౌడీమూక

### కిడ్నాప్ కేసులో పోలీసులపైకి దాడికి రైడీల యత్నం

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : హైదరాబాద్‌లో రౌడీ మూకలు, దొంగల ముఠాలు రెచ్చిపోతున్నాయి. వారి ఆగడాలను అడ్డుకునేందుకు యత్నించిన పోలీసులపైనే దాడులకు తెగబడుతున్నాయి. ఇటీవల అంబర్‌పేట వద్ద పార్థి గ్యాంగ్ ముఠా సభ్యులను పట్టుకోవడానికి పోలీసులు యత్నించగా.. నిందితులు కత్తులతో దాడి చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి మరీ వారిని అరెస్టు చేశారు. మరో రౌడీ మూక గండిపేట బృందావన్ కాలనీలో పోలీసులపై దాడికి యత్నించింది. గురువారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ కిడ్నాప్ కేసులో నిందితులను పట్టుకునేందుకు వెళ్లగా ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులపై కత్తులు, హాకీస్టిక్స్‌తో రౌడీ మూక దాడికి యత్నించింది. వారిని కట్టడి చేయడానికి అక్కడున్న పోలీసులు స్టేషన్‌కు సమాచారం ఇచ్చి అదనపు బలగాలను రప్పించారు. దీంతో రౌడీ మూక పరారయ్యేందుకు యత్నించింది. పారిపోతున్న వారిలో నలుగురిని పోలీసులు పట్టుకున్నారు. భూ వివాదం నేపథ్యంలో ఈ నెల 10న నరేందర్, ప్రవీణ్‌ను ఈ ముఠా సభ్యులు కిడ్నాప్ చేశారు. రూ.25 కోట్ల విలువైన స్థలంలో వీరు తిష్టవేశారు. దీంతో బాధితులు కబ్జా విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారిని అరెస్టు చేసే సమయంలో ప్రతిఘటన ఎదురైంది. ఎట్టకేలకు అరెస్టు చేసిన వారిని పోలీసులు శుక్రవారం ఉప్పర్‌పల్లి కోర్టులో హాజరుపర్చగా నిందితులకు న్యాయస్థానం ఏడు రోజులు రిమాండ్ విధించింది.

### అపార్ట్‌మెంట్ నుంచి దూకి

## యువతి ఆత్మహత్య

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : హైదరాబాద్‌లో దారుణం జరిగింది. మియాపూర్ జనప్రియ అపార్ట్ మెంట్ పై నుండి ఓ యువతి దూకి ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే జనప్రియ అపార్ట్ మెంట్ లో నివసాం ఉంటున్న 25 ఏళ్ల శృతి పై అంతస్తు నుంచి కిందకు దూకింది. దీంతో తీవ్ర రక్త స్రవంతో యువతి కొట్టిమిట్టాడింది. స్థానికులు యువతిని గమనించి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి తీసుకెళ్లే క్రమంలోనే

2లో

## ఒడిషాలో ప్రమాదానికి గురైన హైదరాబాద్ బస్సు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : హైదరాబాద్ నుంచి యాత్రికులతో బయలుదేరి ఒడిశా వెళ్లిన ఓ బస్సు ప్రమాదానికి గురైంది. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ పాతబస్తీలోని ఛత్రినాక ప్రాంతానికి 23 మంది తీర్థయాత్ర నిమిత్తం ఒడిశా వెళ్లారు. బరంపురం సమీపంలో వీరు ప్రయాణిస్తున్న బస్సును మరో ట్రావెల్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మృతులను ఉదయ్‌సింగ్, క్రాంతిభాయ్, ఉప్పలయ్యగా గుర్తించారు. మరో 20 మందికి గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

# సంపాదకీయం

## దుబారా పథకాలకు చెక్ పెట్టాల్సిందే !

అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామని చెప్పిన గత పాలకుల ధోరణి కారణంగా ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పులకుప్పగా మారింది. విభజన వల్ల జరిగిందిదే. విభజన వల్ల రెండు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేసిన ఘనత కెసిఆర్, జగన్‌లకే దక్కుతుంది. ఈ ఇద్దరి కారణంగా విభజన లక్ష్యం వెనక్కి పోయింది. ఇద్దరూ గోబెల్స్‌ను మించి అభివృద్ధి పేరుతో అతిగా ప్రచారం చేశారు. ఎపిలో కనీసం 14.70 లక్షల కోట్లు అప్పుపెట్టి పోయారు జగన్ మహాశయులు. తెలంగాణలో కూడా ఏడులక్షల కోట్లను అప్పుగా పెట్టి పోయారు మరో మహాశయుడు కెసిఆర్. ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా పాలన సాగించారు. అప్పులనుచి ఇప్పటి కిప్పుడు బయటపడడం సాధ్యం కాదు. దీనికి కేంద్రంలోని బిజెపి కూడా ఓ కారణం. అప్పులకుప్పగా రాష్ట్రాలు మారుతున్నా చోద్యం చూసిన మోడీ ప్రభుత్వం..ఇప్పుడు నీతి వాక్యాలు పలుకుతోంది. తెలంగాణలో అయితే బిజెపి నేతలకు వేరే పనేమి లేనట్లుగా విమర్శలతో కాలయాపన చేస్తున్నారు. కేంద్రంలో అంతా బ్రహ్మాండంగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారు. అప్పులు చేయకుండా రాష్ట్రాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇలా పాలకులు ఇష్టానుసారం అప్పులు చేసి వెళితే దాని బాధ్యత ఎవరిదన్న చర్చ చేయాలి. రైతుబంధు విషయంలో ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రభుత్వం సరైన అడుగులు వేస్తోంది. అర్హులకే ఇవ్వడంతో పాటు, గతంలో అప్పనంగా రైతుబంధు సాయం పొందిన వారి జాబితాను సిద్ధం చేస్తోంది. దాదాపు 25వేల కోట్లు వృధా అయినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెబుతున్నారు. ఇలాంటి దుబారాకు సంబంధించి నిక్కచ్చిగా వ్యవహరిం చాల్సిందే. ఎందుకంటే ఆస్తుల మాట ఎలా ఉన్నా ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. కొత్త కొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు కెసిఆర్, జగన్‌లు చాటుకున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేసారు. ఇదంతా అభివృద్ధిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెట్టారు. కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నా..కొత్తగా వచ్చిన తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబులకు పట్టడం లేదు. ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి..ఎంతమంది పేదలు ఉన్నారు..ఎంతమంది కిలో బియ్యం వాడుతు న్నారన్నది గమనించడం లేదు. బియ్యం పక్కదారి పట్టి అమ్ముకుంటున్నా పట్టించుకోవడం లేదు. రూపాయి కే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఉచిత విద్యుత్ కూడా ఇప్పుడు ఆందోళనలకు కారణం అవుతోంది. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్నప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం వేరన్న పద్దతిలో పాలన సాగాలి. రైతుబంధు కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి.దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రం.. ప్రజలే అని గుర్తించాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర వల్లభులు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. జీతాలు సకాలంలో ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేసామనుకుంటున్న కెసిఆర్, జగన్‌లు కళ్లు తెరిపించాలి. అసవరమైతే అందుకు వారిని బాధ్యతులను చేయాలి. చేసిన పఅ÷–పులకు శిక్షలు పడేలా చేయాలి. ఇకముందు రాజకీయ పార్టీలు, నేతలు ఇలా బాధ్యతా రహితంగా వ్యవహరించకుండా కట్టడి చేయాలి. ఇప్పటికైనా పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని పాలకులు గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అపపులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పద్దతులు ఇకనుంచి పోవాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ప్రజలు కూడా దోచిపెట్టినంత కాలం తింటారు. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగించిన ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతు రుణమాఫీలు, ఉచిత గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల ద్వారా లక్షల కోట్లు దుర్వినియోగం అయ్యాయి. విపక్షాలు కూడా విమర్శలు మాని ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టడానికి సహకరించాలి. మంచి సూచనలు ఇవ్వాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యులు కాగలరు.

# రియల్టర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

## - కన్నకొడుకే కాలయముడని నిర్ధారణ
## - ఆస్తికోసం తండ్రిని చంపించిన తనయుడు

హైదరాబాద్,జూలై13: కన్నకొడుకే తండ్రి పాలిట కాలయముడయ్యాడు. ఆస్తికోసం తండ్రిని ముట్టు పెట్టాడు. చేతికి మట్టి అంటకుండా సుపారీ ఇచ్చి మరీ హత్య చేయించాడు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో సంచలనం సృష్టించిన హత్యకేసు చిక్కుముడిని పోలీసులు ఛేదించారు. రియల్టర్ కమ్మరి కృష్ణను అతడి కుమారుడే హత్య చేయించినట్లు పోలీసులు నిర్ధారించి నిందితుడిని అరెస్టు చేశారు. నిందితుడు మొదటి భార్య కుమారుడని పోలీసులు తెలిపారు. ఆస్తి మొత్తం మూడో భార్యకు రాసిస్తున్నాడనే కక్షతో ఈ దారుణానికి ఒడిగట్టాడని పేర్కొన్నారు. రూ.25 లక్షల సుపారీ ఇచ్చి ముగ్గురితో హత్య చేయించినట్లు వివరించారు. నిందితుల నుంచి 3 కత్తులు, 2 కార్లు, ఓ బైక్ స్వాధీనం చేసుకున్నామని శంషాబాద్ డీసీపీ రాజేశ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. కృష్ణ మొదటి భార్య, ఆమె పిల్లలను పట్టించుకోకుండా రెండో వివాహం చేసుకోగా ఆమె మృతి చెందిన తర్వాత మూడో వివాహం చేసుకున్నాడు. మూడో భార్య పావనికి 16 నెలలు కుమార్తె ఉంది. ఆమె పేరిట దాదాపు రూ.16 కోట్ల విలువచేసే ఆస్తిని కేకే రిజిస్ట్రేషన్ చేశారు. తన తండ్రిని ఇలాగే వదిలేస్తే ఆస్తి మొత్తం పావనికే రాసి ఇస్తాడని ఉద్దేశంతో ఎలాగైనా కృష్ణను చంపాలని అతని కుమారుడు పథకం వేశాడు. కృష్ణ వద్ద పని చేసే అంగరక్షకుడు బాబా శివానంద్ అలియాస్ బాబాకు 25 లక్షలు, ఒక ఇల్లు ఇస్తానని ఆశ చూపాడు. ఇందుకు అంగీకరించిన బాబా శివానంద్ రూ.2లక్షలు అడ్వాన్స్ తీసుకొని ఈ నెల 10వ తేదిన సాయంత్రం 5.30 గంటలకు బాబా, జీలకర్ర గణెళిష్ ఆలియాస్ లడ్డు, మైనర్ బాలుడితో కలిసి కమ్మదనంలోని కేకే ఫామ్‌హౌస్‌కు చేరుకున్నారు. జీలకర్ర గణెళిష్, మైనర్ బాలుడు ఇద్దరు కలిసి కమ్మరి కృష్ణ చేతులు వెనక్కి పట్టుకోగా... బాబా తనతో పాటు తెచ్చుకున్న కత్తితో గొంతు కోసి, పొట్టలో పొడిచి పరారయ్యారు. అతని అరుపులు విని పైఅంతస్తులో ఉన్న భార్యవచ్చి కృష్ణను శంషాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా

అప్పటికే మృతి చెందాడు. ఈ హత్యపై మృతుడు కమ్మరి కృష్ణ మూడో భార్య పావని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరిపి నిందితులను అరెస్టు చేసి రెండు కార్లు, ఒక ద్విచక్ర వాహనం, మూడు కత్తులు ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని డీసీపీ రాజేష్ తెలిపారు. మృతుడు కృష్ణకు రూ.వంద కోట్లకుపైగా ఆస్తులున్నాయి. ఇతని మొదటి భార్యకు ఇద్దరు కుమారులున్నారు. మూడో భార్య సంతానం మొదటి పుట్టినరోజు వేడుకలు 4 నెలల క్రితం నగరంలో చేశారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి

ఫోన్లకు దూరంగా ఉంచితే చాలా సమస్యలను నివారించవచ్చన్నారు. కుటుంబ వ్యవస్థ విచిన్నం కావడమే చిన్నారుల మానసిక బలహీనతలను కారణం. చిన్నారుల మానసిక దృఢత్వానికి ఉమ్మడి కుటుంబం తోడ్పడుతుంది. పిల్లలను మానసికంగా సంసిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. ఇందు కోసం పిల్లలకు సోషల్ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్ నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు, కాలేజీల్లో స్జబెక్ట్ నేర్పించడమే కాదు.. మోరల్ పోలీసింగ్ కూడా నేర్పించాలి. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించే వ్యవస్థ ఉండాలని నిర్వాహకులకు సూచించాం. స్కూళ్లు, కాలేజీల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అవసరం ఎంతో ఉంది. పోలీసులకు సమాచారం చేరవేసేలా వ్యవస్థను తయారు చేసుకుంటే.. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చవచ్చు. డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరోను ఏర్పాటు చేసింది. డ్రగ్స్ పై ప్రభుత్వం యుద్ధమే ప్రకటించింది. మీ అన్నగా పిలుపునిస్తున్నా? డ్రగ్స్ నిర్మూలనకు సహకరించండి. ఉద్యమాల గడ్డ తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి. అన్ని ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో కేరళ మాదిరిగా మోరల్ పోలీసింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నానని సిఎం చెప్పారు. మోరల్ పోలీసింగ్‌తో అన్ని రకాల సమస్యలను పరిష్కరించొచ్చు అని రేవంత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలని నిర్ణయించింది. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్‌లో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రజాప్రతినిధి అనేది అత్యంత పవిత్రమైన బాధ్యత. సమస్యలకు భయపడి పారిపోవద్దు? నిలబడి సమస్యలపై పోరాడాలి. జీవితంలో ఫోకస్‌గా పనిచేయండి.. లక్ష్యాలను సాధిస్తారు. రోజుకు 16 గంటలు మీరు ఎంత ఫోకస్ గా పని చేస్తారో? అది మీ లక్ష్యాన్ని అంత చేరువ చేస్తుంది. మన జీవితం మన చేతుల్లోనే ఉంది? మన జీవితాన్ని ఎలా డిజైన్ చేసుకోవాలో మన చేతుల్లోనే ఉంటుంది. గొప్ప వ్యక్తులు ఎవరూ గొప్ప కుటుంబాల నుంచి రాలేదు. ఎవరూ ఎవరికంటే తక్కువ కాదు అని రేవంత్ పేర్కొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు

నిర్మించేలా ఉండాలన్నారు. అందుకు కావాల్సిన సాయాన్ని అందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డిపేర్కొన్నారు.

**ఐటీఐల రూపురేఖలు మారుస్తాం..**

“కేవలం ఉద్యోగాలను సృష్టించే సంస్థలుగా కాదు.. దేశానికి మేధావులను అందించే సంస్థలుగా ఇంజనీరింగ్ సంస్థలు ఉండాలి. ఇంజనీరింగ్‌లో కేవలం కంప్యూటర్ సైన్స్ పైనే కాదు... సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ లాంటి అన్ని రకాల కోర్సులనూ ప్రోత్సహించాలి. స్కిల్ డెవలప్మెంట్‌లో భాగంగా టాటా భాగస్వామ్యంతో రూ.2400 కోట్లతో ప్రభుత్వం ఐటీఐల రూపురేఖలు మారుస్తోంది. ఫార్మా, ఐటీ తర్వాత ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రపంచాన్ని నడిపించబోతోంది. యువత కోసం త్వరలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం” అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**త్వరలోనే జాబ్ క్యాలెండర్..**

“మా ప్రభుత్వానికి భేషజాలు లేవు... నిరుద్యోగులకు మేలు జరిగేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయి. నోటిఫికేషన్ల ప్రకారమే ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో ముందుకెళుతోంది. పదేళ్లు ఉద్యోగాల భర్తీ చేయాలని నిరుద్యోగ యువత కొట్లాడింది. కానీ.. ఇప్పుడు పరీక్షల వాయిదా కోసం కొన్ని రాజకీయ శక్తులు, కొన్ని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు ఆమరణ దీక్షలు చేస్తున్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్‌ను తీసుకురాబోతున్నాం. యూపీఎస్సీ తరహాలో ప్రతీ ఏటా క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తాం. విద్యాసంస్థలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారకూడదనేదే మా ప్రభుత్వ విధానం. మేం అధికారంలోకి వచ్చిన మొదటి 30రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. ఆర్థిక భారం, ఇతర సమస్యలు ఉన్నా... ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ మా ప్రభుత్వం ముందుకు వెళుతోంది” అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# కేయూ వసతి గృహంలో ఊడిపడ్డ పెచ్చులు

## ఆందోళనకు దిగిన విద్యార్థులు

వరంగల్, **తెలంగాణ ముచ్చట్లు** : వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్ ఊడిపడిన విషయం మరువక ముందే మరో ఘటన చోటుచేసుకున్నది. వర్సిటీలోని పోతన ఉమెన్స్ హాస్టల్‌లోని ఓ గదిలో అర్ధరాత్రి స్లాబ్ కుప్పకూలింది. అయితే ఆ సమయంలో గదిలో ఎవ్వరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అయితే ఈ ఘటపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తంచేశారు. హాస్టల్‌లో ఉండాలంటే ప్రాణాలమీదికి వస్తున్నదని, ఎన్నిసార్లు వర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోతున్నదని చెప్పారు. హాస్టల్ వార్డెన్‌ను నిలదీశారు. పైకప్పు ఊడిన ఘటనపై విద్యార్థులు ఆందోళనకు దిగారు. రాణిరుద్రమదేవి హాస్టల్‌ను పరిశీలించడానికి వచ్చిన రిజిస్ట్రార్ మల్లారెడ్డిని నిలదీశారు. హాస్టళ్లను ఎవరూ పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయనతో వాగ్వాదానికి దిగారు. రిజిస్ట్రార్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు.కాగా, గత నెల 29న వర్సిటీ క్యాంపస్‌లోని ఉమెన్స్ హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్ ఊడిపడటంతో పీజీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న లూనావత్ సంధ్య అనే విద్యార్థిని తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఫ్యాన్ మీదపడంతో ఆమె తలకు తీవ్రగాయమైంది. తోటి విద్యార్థులు వెంటనే ఆమెను దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో హాస్టల్‌లోని ఓ గదిలో పైకప్పు పెచ్చులు ఊడిపడిన ఘటనపై కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. కేయూలోని రాణిరుద్రమ హాస్టల్‌ను శనివారం రిజిస్ట్రార్ మల్లారెడ్డి పరిశీలించారు. దీంతో విద్యార్థులు ఆయన్ను అడ్డుకున్నారు. హాస్టళ్లను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. కేయూ రిజిస్ట్రార్ తో వాగ్వాదానికి దిగారు. శుక్రవారం కేయూ వసతిగృహంలోని ఓ గదిలో పైకప్పు పెచ్చులు ఊడిపడ్డాయి. ఆ సమయంలో విద్యార్థులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

# అపార్ట్‌మెంట్ నుంచి దూకి యువతి ఆత్మహత్య

శృతి మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. ఆస్పత్రికి చేరుకున్న పోలీసులు యువతి మృతిపై కేసు నమోదు చేసుకున్నారు. డిప్రెషన్ కారణంగానే ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసులు భావిస్తున్నారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# ఆధునీకరణతో పూర్తి కావచ్చిన చర్లపల్లి రైల్వే స్టేషన్

రైల్వేస్టేషన్‌కు సంబంధించిన చిత్రాలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తాజాగా ఎక్స్ వేదికగా పంచుకున్నారు. సుమారు రూ.434 కోట్ల బడ్జెట్‌తో రూపుదిద్దుకున్న ఈ రైల్వేస్టేషన్ తెలంగాణలో నాలుగో అతిపెద్ద రైల్వేస్టేషన్ కాబోతోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే 98 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. 9 ఎ÷–లాట్‌ఫామ్‌లు కలిగిన ఈ స్టేషన్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీ తగ్గుతుందని పేర్కొన్నారు. సుదూర ప్రాంత రైళ్లు, ఎంఎంటీస్ రైళ్ల మధ్య మారడానికి ఈ స్టేషన్ వీలు కల్పిస్తుందన్నారు. మరోవైపు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునర్నిర్మాణ పనులు జరుగుతున్నవేళ.. ఈ రైల్వే స్టేషన్‌ను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# 35 లక్షల విలువైన క్వింటాలన్నర గంజాయి పట్టివేత

భూక్యా రాము కోసం పోలీస్ టీం వెతుకుతున్నారని తెలిపారు. జిల్లా పై నిరంతర నిఘా పెట్టామని గంజాయి లాంటి మాధకద్రవ్యాలు తెస్తే కఠినంగా ఉంటామని చెప్పారు ఎస్పీ శరత్ చంద్ర పవార్.

# రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య

నెలాఖరులోగా చెల్లిస్తామని తెలిపారు. ఆర్టీసీలో 3,035 ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రం నుంచి లగ్జరీ బస్సులు నడుపుతామన్నారు. అన్ని జిల్లా కేంద్రాల నుంచి ఏసీ బస్సులు ప్రారంభిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. త్వరలో నల్గొండ జిల్లాకు మరిన్ని బస్సులు తెస్తామన్నారు. కొత్త బస్సుల్లో నల్గొండకు 100 కేటాయించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక



# 25 కె.వి కొత్త డిబి ఏర్పాటు

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : చింతకాని మండలం నేరడ గ్రామంలో 2.3వ వార్డుల్లో గత కొద్దిరోజుల నుంచి కరెంటు సరిలేక వీధి లైట్లు సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కరెంటు సమస్యలపై కోరగా కరెంట్ అధికారులు తక్షణ ఆదేశాలు ఇవ్వగా ఈ రోజు కరెంట్ ఏడి తిలక్ ఏఈ సిహెచ్ వెంకన్న దగ్గరుండి కొత్త 25 కె.వి.డిబిని ఏర్పాటు చేయించారు గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు షేక్ దస్తగిరి మట్టా వెంకటరావుమట్టా నరసింహారావు కొండమీదా సాయికుమార్ పులిపాటి మధు సూరగని రాంబాబు మట్టా వీధి బాబు తదితరులు ఉన్నారు.

# రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయింపు



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : వైరా మండలం రెబ్బవరం గ్రామంలో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబాపూలే వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నందు విద్యార్థినులకు భోజనం సరిగా వండి పెట్టడం లేదని శనివారం నాడు తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఇక్కడున్న మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించవలసి ఉండగా పూర్తి విరుద్ధంగా ఉందని, సరైన విధానంలో వంట చేయడం లేదని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అధికారులు కలగజేసుకొని ఈ పాఠశాల పై చర్య తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు ధర్నా డిమాండ్ చేస్తున్నారు.

# నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మంత్రి తొలుత మధ్యాహ్నం 1:30 గంటలకు కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫ%శీ%డ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 3:30 గంటలకు ఖమ్మం రూరల్ మండలం కొండాపురంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, సాయంత్రం 4:30 గంటలకు ఆరెంపులలో బీటీ రోడ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు ఖమ్మం రూరల్ మండలం గూడూరు పాడులో హెల్త్ సబ్ సెంటర్ భవనాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత సాయంత్రం 5:30 గంటలకు తనగంపాడు గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మంత్రి పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు

# లావణ్యకు రక్షణ కల్పించండి

## డిజిపిని కలిసి కోరిన లాయర్

హైదరాబాద్,జూలై13, తెలంగాణ ముచ్చట్లు : హీరో రాజ్ తరుణ్, లావణ్య కేసులో న్యాయవాది డీజిపిని కలిసారు . ఆత్మహత్య చేసుకుంటానని జూలై 12న రాత్రి న్యాయవాది రాజేష్ కు మెసేజ్ చేసింది లావణ్య. దీంతో లావణ్యకు రక్షణ కల్పించాలని ఆమె తరపు న్యాయవాది రాజేష్ డీజీపీని కోరారు. గత అర్ధరాత్రి లావణ్య కాల్ చేసి కేసుకు సంబంధించి కొన్ని ప్రశ్నలు అడిగింది. రాజ్ తరుణ్ అరెస్ట్ అవుతాడా, నన్ను పెళ్లి చేసుకుంటాడా, నా పై దాడి చేస్తాడా అని అడిగింది. మరో అరగంట తర్వాత నేను ఉండలేను అంటూ మెసేజ్ చేసింది. వెంటనే 100 కి డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాను. వెంటనే పోలీసులు ఆమెను రిస్క్యూ చేసి కాపాడారు. లావణ్యను స్టేట్ హోమ్ కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వాలని డీజీపీని ఆమె న్యాయవాది కోరారు. ఈ లోకంలో నా పయనం పూర్తి చేసాను. అందుకే ఈ లోకం నుండి వెళ్లిపోతున్నాను. నేను ఏంటో తెలిసిన మనుషులే నన్ను తప్పు బట్టారు .నేను ఎవరో తెలియని వాళ్ళు నా వెంట నిలిచారు. రాజ్‌తరుణ్ చేతిలో దారుణంగా మోసపోయాను. నేను నమ్మిన వారే నన్ను మోసం చేశారు .మైండ్ గేమ్, గాసిప్స్‌తో విసిగిపోయాను. మస్తాన్ కేసులో నేను కీలు బోమ్మను అయ్యాను. ప్రతిదీ ఒక పథకం ప్రకారం జరిగింది. నా భర్త నాకు కావాలని మాల్విని బతిమలాడాను.. కానీ మాల్వి నిపించుకోలేదు. నా చావుకు కారణం రాజ్‌తరుణ్, అతని తల్లిదండ్రులే.నా చావుకు ప్రధాన కారకురాలు మాల్వీ మల్‌హోత్రా. నాకు తినడానికి తిండి లేదని మొత్తుకుంటున్నా. రాజ్‌తరుణ్‌తో మాల్వీ మల్హోత్రా ఎంజాయ్ చేస్తోంది. రాజ్‌తరుణ్, మాల్వీ మోజులో పడి మారిపోయాడు. రాజ్‌తరుణ్ నా మరణాన్ని కోరుకుంటున్నాడు అని లావణ్య సూసైడ్ నోట్ లో ఆవేదన వ్యక్తం చేసింది.

# నగరంలో మరో భారీ మోసం

## – ఉద్యోగాల పేరుతో వసూళ్లు
## – బోర్డు తిప్పేసిన జాగృతి కన్సల్టెన్సీ

హైదరాబాద్,జూలై13తెలంగాణ ముచ్చట్లు : హైదరాబాద్ నగరంలో మరో భారీ మోసం బయటపడింది.ఈమధ్య కాలంలో కొందరు దుండగులు నిరుద్యోగుల్ని టార్గెట్ చేసుకొని భారీ మోసాలకు పాల్పడుతున్నారు. మంచి జీతాలిచ్చే పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ శఠగోపం పెడుతున్నారు. వారిని నమ్మించేందుకు.. ఫేక్ కంపెనీలను సైతం సృష్టిస్తున్నారు. తీరా తమ చేతికి డబ్బులందాక.. బోర్డు తిప్పేస్తున్నారు. ఇప్పుడు ఇలాంటి మోసమే తాజాగా హైదరాబాద్‌లో వెలుగు చూసింది. ఉద్యోగాల పేరుతో యువత నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసి, ఓ కన్‌స్టలెన్సీ సంస్థ బోర్డ తిప్పేసింది. దీంతో బాధితులు లబోదిబోమంటున్నారు. జూబ్లీహిల్స్ లో జాగృతి కన్‌స్టలెన్సీ పేరుతో ఓ ఐటీ కంపెనీ ఉంది. ఉద్యోగాలు ఇస్తాం.. ఉద్యోగాలు ఇప్పిస్తాం అంటూ భారీ ఎత్తున డిజిటల్ అండ్ సోషల్ మీడియాలో ప్రచారం చేసింది. నమ్మిన నిరుద్యోగులు కంపెనీకి పోటెత్తారు. ఇక్కడే తన కుట్రను అమలు చేసింది జాగృతి కన్‌స్టలెన్సీ.ఉద్యోగం ఊరికే రాదు.. 2 లక్షల రూపాయల డిపాజిట్ చేయాలని కండీషన్ పెట్టింది. ఐటీ కంపెనీ.. ఐటీ కంపెనీలో ఉద్యోగం కదా అని.. 12 వందల మంది నిరుద్యోగులు.. తలా 2 లక్షల రూపాయలు కట్టారు. 2 లక్షలు కట్టినోళ్లకు ఫేక్ ఆఫర్ లెటర్స్ తో ఉద్యోగాలు ఇచ్చింది.. ఆఫీసుల్లో సీట్లు కూడా ఏర్పాటు చేసింది. కాకపోతే జీతాలు మాత్రమే ఇవ్వలేదు.. మూడు నెలలుగా జీతాలు ఇవ్వక పోవటంతో కంపెనీని నిలదీశారు ఉద్యోగులు. జీతాలు అయినా ఇవ్వండి లేదంటే మేం కట్టిన 2 లక్షల రూపాయలు అయినా తిరిగి ఇవ్వండి అంటూ డిమాండ్ చేశారు. పరిస్థితులు చేయిదాటి పోవటంతో.. రాత్రికి రాత్రి బోర్డు తిప్పేసింది జూబ్లీహిల్స్ లోని జాగృతి కన్‌స్టలెన్సీ. మొత్తం 12 వందల మంది నుంచి 24 కోట్ల రూపాయలను జాగృతి కన్‌స్టలెన్సీ డైరెక్టర్ జగదీశ్ వసూలు చేసినట్లు చెబుతున్నారు బాధిత నిరుద్యోగులు. ఇప్పుడు ఆఫీసుకు తాళాలు వేసి వెళ్లిపోయారని.. కంపెనీ మోసం చేసిందంటూ పోలీస్ కంప్లయింట్ ఇచ్చారు. కొన్నాళ్ల క్రితం హైదరాబాద్‌లో జాగృతి కన్‌స్టలెన్సీ పేరుతో ఒక ప్రైవేట్ కంపెనీ వెలిసింది. ఈ సంస్థకు ఆకుల జగదీశ్ అనే వ్యక్తి డైరెక్టర్. తమకు రూ.2 లక్షలు చెల్లిస్తే చాలు.. తామే ట్రైనింగ్ ఇప్పించి, మంచి జీతాలు ఇచ్చే సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆ కంపెనీ నమ్మించింది. ఆ ఆఫీస్ చూడ్డానికి ఎంతో అట్రాక్టివ్‌గా ఉండటం, కొందరు ఉద్యోగులు కూడా ఉండటం చూసి.. నిరుద్యోగులు ఎగబడ్డారు. వాళ్లు చెప్పినట్లేగానే రూ.2 లక్షలు ఇచ్చారు. ఇలా మొత్తం 1200 మంది నుంచి రూ.2 లక్షలు చొప్పున.. రూ. 24 కోట్ల వరకూ వసూలు చేసింది. అయితే.. రోజులు గడుస్తున్నా ఉద్యోగాలు ఇప్పించకపోవడం, ఆ సంస్థలో పని చేసే ఉద్యోగులగూ జీతాలు ఇవ్వకపోవడంతో.. అందరూ ప్రశ్నించడం మొదలుపెట్టారు.ఇప్పుడు ఆ కంపెనీ బోర్డు తిప్పేసింది. అందులో పని చేసే ఉద్యోగులతో పాటు డబ్బులిచ్చిన నిరుద్యోగులు ఆ కంపెనీ వద్దకు వెళ్ల చూడగా.. దానికి తాళాలు వేసి ఉన్నాయి. దీంతో తాము మోసపోయా మని గ్రహించి.. బాధితులు లబోదిబోమంటూ రోదిస్తున్నారు. పోలీసులను ఆశ్రయించి, తమకు న్యాయం చేయాలని కోరారు. దీంతో.. ఈ వ్యవహారంపై అధికారులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న జాగృతి కన్‌స్టలెంట్ డైరెక్టర్ జగదీశ్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇదే సమయంలో.. ఇలాంటి మోసపూరిత సంస్థల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుడ్డిగా డబ్బులు ఇవ్వొద్దని సూచిస్తున్నారు.

# విద్యార్థులకు డ్రగ్స్ చేరకుండా కట్టుదిట్టమైన చర్యలు

## ప్రహరీ క్లబ్‌లతో అడ్డుకోవాలని నిర్ణయం

హైదరాబాద్,జూలై13తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్రంలో డ్రగ్స్‌ను అరికట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త వ్యూహంతో ముందుకు వెళ్తోంది. ఈ క్రమంలో పాఠశాలల్‌ఓ చిన్నారులు డ్రగ్స్ బారిన పడకుండా కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ హైస్కూళ్లల్లో ప్రహరీ క్లబ్ లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం ఆదేశాలు జారీ చేశారు. పిల్లలను మాదకద్రవ్యాల దుర్వినియోగం నుంచి దూరం చేయడానికి ప్రహరీ క్లబ్ లు ఏర్పాటుచేయనున్నారు. పాఠశాలల్లో ప్రహరీ క్లబ్ అధ్యక్షుడిగా హెడ్ మాస్టర్ లేదా ప్రిన్సిపాల్ ఉంటాడు. వైస్ ప్రెసిడెంట్ గా సీనియర్ టీచర్ లేదా ఫ్రెండ్లీ టీచర్ ఉంటారు. 6 నుంచి పదో తరగతి వరకు ప్రతి క్లాసు లో ఇద్దరు విద్యార్థులు స్థానికంగా ఉండే పోలీస్ స్టేషన్ నుంచి ఒక పోలీస్.. పేరెంట్స్ నుంచి ఒకరు ప్రహరీ క్లబ్ లో సభ్యులుగా ఉంటారు. పిల్లలు మత్తు పదార్థాలుగా ఉపయోగించే ఔషధ మందులు, పదార్థాలు.. ఇతర రకాల వస్తువులు చేరకుండా నిరోధించడానికి ఈ క్లబ్ లు ఏర్పాటు చేయనుంది. దీనికి సంబంధించి ప్రభుత్వం త్వరలోనే పూర్తి గైడ్ లైన్స్ విడుదల చేయనుంది.



# వనపర్తిని క్రీడా హాబ్ గా మలిచేందుకు కృషి

## ఔ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి రాష్ట్రస్థాయిలో, ఎంఎల్‌ఏగా తాను నియోజకవర్గంలో క్రీడలకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలను,సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శనివారం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కి పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ఆయన హాజరై శివసేన రెడ్డి ని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసు నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తాను నిరంతరాయంగా కృషి చేస్తూ గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు చురుకైన పాత్ర పోషిస్తు నేడు తెలంగాణ రాష్ట్రంలోనే గౌరవప్రదమైన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టడం ఎంతో గర్వకారమని ఆయన పేర్కొన్నారు.

# నేడు కొత్తగూడెం నియోజకవర్గంలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు స్థానిక రైల్వే స్టేషన్ ను సందర్శించి, అక్కడ ప్రయాణికుల మౌలిక వసతులను పరిశీలించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి కొత్తగూడెంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి, సుజాతనగర్ మండలాల, కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కలవనున్నట్లు ఎంపీ రఘురాం రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ తర్వాత సాయంత్రం 4 గంటలకు పెద్దమ్మ తల్లి దేవస్థానానికి వెళ్లి.. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. 4:30 గంటలకు కేటీపీఎస్ అతిథి గృహానికి చేరుకుంటారు. అక్కడ పాల్వంచ రూరల్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కలవనున్నారు. పార్టీ శ్రేణులతో ఆత్మీయంగా చర్చించడంతోపాటు.. స్థానికంగా సమస్యలను తెలుసుకోనున్నారు.

# కాళ్లకు దండం పెట్టే సంస్కృతి పోవాలి: చంద్రబాబు

అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : కాళ్లకు దండం పెట్టే సంస్కృతి వీడాలని సీఎం చంద్రబాబు తెలిపారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో చంద్రబాబు మీడియాతో చిట్‌చాట్ చేశారు. ‘ఎవరైనా నా కాళ్లకు దండం పెడితే, వారి కాళ్లకు నేను దండం పెడతా. ఇవాళ్టి నుంచి నా కాళ్లకు దండం పెట్టే విధానానికి ఫుల్‌స్టాప్ పెడుతున్నా. తల్లిదండ్రులు, భగవంతుడి కాళ్లకు దండం పెట్టాలి తప్ప నాయకులకు కాదు. నాయకుల కాళ్లకు దండం పెట్టి ఎవరూ తమ గౌరవాన్ని తగ్గించుకోవద్దు. నాయకుల కాళ్లకు ప్రజలు, పార్టీ శ్రేణులు దండం పెట్టొద్దనే సంస్కృతి నా నుంచే ప్రారంభిస్తున్నా‘ అని సీఎం చంద్రబాబు తెలిపారు. అనంతరం ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు.

TELANGANA MUCHATLU
తెలంగాణ ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఆదివారం 14 -07- 2024
వరంగల్






# తుమ్మల మార్క్

## -ఆయన మాటే ఒక శాసనం.

- శంకుస్థాపనలు... ప్రారంభోత్సవాలు చేసిన ఘనత మంత్రి తుమ్మల దే
- అభివృద్ధి పనుల కోసం పరుగులు పెట్టించే నేతగా మంత్రి తుమ్మల కి పేరు
- జలాశయాలు, రహదారులు అభివృద్ధిలో తుమ్మలదే పైచేయి

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :**ఆయన మాటచ్చిడంటే మా మాటకు తిరుగుండదనేది నగ్నసత్యం.. ఆయన ఇచ్చినహామీలను అమలు చేసేందుకు నిరంతరం పరితపిస్తూ ఒక్కొక్కటి అమలుకు శ్రీకారం చుడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన మార్క్ చూపించి నాటి నుంచి నేటి వరకు ఆయన ఎక్కడుంటే అక్కడ అభివృద్ధి అనేది నానుడి... ఉమ్మడి రాష్ట్రంలో తుమ్మల వేసిన శిలాఫలకాలు అందరికి కన్పిస్తుంటాయి.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాయకన్ గూడెం నుంచి మొదలుకుంటే వాజేడు, వెంకటాపురం వరకు తుమ్మల చేసిన అభివృద్ధిని అధికారంలో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నా నలుగురికి ఉపయోగపడేలా చేసిన కార్యక్రమాలే ఈ స్థాయికి తీసుకొచ్చాయి. నాకు గెలుపోటములు కాదు.. నేను చేసిన అభివృద్ధే అందరికి ఆదర్శమంటూ తుమ్మల నాగేశ్వరరావు సభలు, సమావేశాల్లో నిత్యం చెప్తున్నా మాటలివి. మీరు సొంత పనులు కాదు.. జనాలకు ఉ పయోగపడేలా పనులు సూచించండి.. అవి అందరికి గుర్తు ఉ ంటాయి.. అందరికి ఉపయోగపడుతాయంటూ నలుగురికి మంచి చేసేలా చూస్తుంటారు. ఉమ్మడి రాష్ట్రంలో తుమ్మల మార్క్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తుమ్మల నాగేశ్వరరావు చిన్న నీటిపారుదల, భారీ నీటిపారుదల, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖామంత్రిగా పని చేశారు. నాడు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఉన్న సమయాల్లో ఉమ్మడి రాష్ట్రంలోనే తుమ్మల నాగేశ్వరరావు మంచి పేరు సంపాదించాడు. పని రాక్షసుడిగా కూడా పేరు స్యాధించిన తుమ్మల నాగేశ్వరరావు క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలకు ఎంత వరకు సేవ చేయాలో... ఎంత వరకు ఉ పయోగపడగలవచ్చు.. అనే అంశాలను భేరిజు వేసుకొని అప్పటి పరిస్థితులకు తగ్గట్టుగా పనులు చేపించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ముగ్గురు ముఖ్యమంత్రుల వద్ద... ముగ్గురు ముఖ్యమంత్రుల వద్ద పని రాక్షసుడిగా పేరు తెచ్చుకున్న తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి రాష్ట్రంలోనే జలాశయాలు, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, ప్రాజెక్ట్ల రూపకల్పనలో కీలకంగా వ్యవహరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏ ప్రాంతానికి వెళ్ళిన ప్రస్తుతం కూడా తుమ్మల నాగేశ్వరరావు చేసిన అభివృద్ధి శిలాఫలకాలే దర్శనమిస్తూ అభివృద్ధిని సూచిస్తున్నాయి. ముగ్గురు ముఖ్యమంత్రుల వద్ద మెచ్చిన నేతగా సామాన్యుడికి అందుబాటులో ఉండటంతో సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం కృషి చేసిన నేతల్లో తుమ్మల గారికి పెద్దపీఠ ఉంది.. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంలో అగ్రికల్చర్, కో ఆపరేటివ్, మార్కెటింగ్ అండ్ హ్యాండ్లుమ్స్ అండ్ టెక్స్టైల్స్ మంత్రిగా కొనసాగుతూ అభివృద్ధిలో జిల్లాను ముందుంచటంలో తన పాత్ర కీలకం. రాష్ట్ర విభజన అయినా...రాష్ట్ర విభజన తర్వాత కూడా తుమ్మల నాగేశ్వరరావు తన చాతుర్యతతో జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టించగలిగాడు. రాష్ట్ర విభజన తర్వాత 2014వ సంవత్సరంలో సారపాక%-% భద్రాచలంను అనుసంధానం చేస్తూ నిర్మించతలపెట్టిన బ్రిడ్జికి తుమ్మల నాగేశ్వరరావు వివిధ మంత్రులతో కలిసి శంకుస్థాపన చేయగా.. ఆ తర్వాత వివిధ కారణాలతో ఆ పనులను చేపించిన వారే కరువయ్యారు.. 2024వ సంవత్సరంలో తుమ్మల నాగేశ్వరరావు మంత్రి అయిన ఆ పనులను వేగవంతం చేపించి పదేళ్ల తర్వాత బ్రిడ్జిని ప్రారంభోత్సవం చేసేలా చేసిన ఘనత కూడా తుమ్మల కే దక్కింది.ఉమ్మడి జిల్లాలో తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారంపై నిరంతరం శ్రమించే వ్యక్తిగా తుమ్మల నాగేశ్వరరావుకు పేరుంది. ఆయన చేసిన అభివృద్ధిని అంత ఇంత కాదు...గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నక్సల్స్ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి పనులు చేసి ఔరా అన్పించారు. సుధీర్ఘకాలం మంత్రిగా పని చేసిన ఆయన ఏజన్సీ ప్రాంతంలో సైతం అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనటం నాడు పెద్ద చర్చనీయాంశంగా ఉండేది. అలాంటి ఏజన్సీ ప్రాంతవాసులు కూడా ప్రస్తుతం రాష్ట్రాలు, జిల్లాలు విభజన అయినా... తుమ్మల చేసిన అభివృద్ధి ఇది అని గర్వంగా చెప్పుకునే స్థాయిలో నిలిచిన వ్యక్తిగా తుమ్మల నాగేశ్వరరావు కి పేరుంది...చిరకాల కోరిక....భక్తరామదాసు ప్రాజెక్ట్ ద్వారా వేల ఎకరాల్లో పంటలు పండి రైతాంగం ఆనందంగా ఉంటున్న క్రమంలోనే సీతారామ ప్రాజెక్ట్తో తన కల సాకారం చేసుకోవాలన్నది తుమ్మల నాగేశ్వరరావు. 2014లో మంత్రిగా ఉన్న సమయంలో నాటి ముఖ్యమంత్రితో కలిసి సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేసి తన కల సాకారం చేసుకోవాలన్నదే తన లక్ష్యంమని, ఈ ప్రాజెక్ట ద్వారా వేలాది మంది ఎకరాల్లో పంటలు పండే అవకాశం ఉండగా... వందలాది మంది రైతులు ఆనందంతో ఉండే అవకాశం ఉండగా..ఆ ప్రాంతమంతా సస్యశ్యామలం కానున్నదనేది తుమ్మల కోరిక. అయితే తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా ఉన్న సమయంలో పనులు వేగంగా జరగ్గా... ఆ తర్వాత ఆ ప్రాజెక్ట్ను పట్టించుకున్న నాదుడు లేడు. 2024వ సంవత్సరంలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తుమ్మల నాగేశ్వరరావు...తన కోరికను నెరవేరాలనుకునే లక్ష్యంతో.. తక్షణమే సీతారామ ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లతో సమీక్షలు, సమావేశాలు నిర్వహించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలమేరకు అధికార యంత్రాంగం క్షేత్రస్థాయికి కదిలి.. పనులు ముగింపు దశకు తీసుకొని రావటంతో కీలకపాత్ర పోషించారు.ట్రయల్ రన్తో తుమ్మల ఆనందం ఇటీవల సీతారామ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ వేసిన సందర్భంలో తుమ్మల నాగేశ్వరరావు తన ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. తన ఏకైక కోరిక ఒక్కటేనని... నేను చేసే అభివృద్ధి మీకు ... మీ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలనే ఉద్దేశ్యం తనదని... మీరు ఈ ప్రాజెక్ట్ కింద పంటలు సాగు చేసుకొని మంచిగా ఉంటే మీ పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుంటారనే ఆశాభావం తనదన్నారు. మనం చేసే ప్రతి కార్యక్రమం మనతో పాటు మన భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉంటూ అభివృద్ధిలో ముందుండాలనేది తన ఆకాంక్షగా చెప్పుకోచ్చారు. రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మంజిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలన్నదే తన ఏకైక లక్ష్యమంటున్నారు. తుమ్మల ముద్ర ఇలా..ఖమ్మం ఎమ్మెల్యేగా విజయం సాధించిన తుమ్మల నాగేశ్వరరావు. రాష్ట్రమంత్రివర్గంలో వ్యవసాయ శాఖామంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో తుమ్మల నాగేశ్వరరావు అనతికాలంలోనే తన ముద్ర వేశారు.. ఆరు నెలల కాలంలోనే తుమ్మల నాగేశ్వరరావు చేసిన అభివృద్ధి చేసిన ప్రజానీకం తుమ్మలంటేనే అభివృద్ధి అనేది మాటలు కాదు.. చేతలు అని చెప్పుకునే స్థాయికి తీసుకొచ్చారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. 6.8కోట్ల పనులిలా..మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు 8.8కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు ఆరు నెలల్లోనే జిల్లాకు తీసుకొని రాగలిగారు. ఐటీహబ్ నుంచి సీఆర్జి టవర్స్ వరకు వర్షపు నీరు వెళ్ళేందుకు డ్రైనేజీ నిర్మాణం కోసం 2కోట్ల రూపాయలను మంజూరు చేశారు. డంపింగ్ యార్డుకు వెళ్ళేందుకు రహదారి నిర్మాణం కోసం 1.15కోట్ల రూపాయలు, 18వ డివిజన్లోని శ్రీరామ్హిల్స్ వెనుకభాగం వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు 1.35కోట్లతో రూపాయలతో డ్రైనేజీని నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. 33వ డివిజన్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా, సీసీ రోడ్ల నిర్మాణానిక 35లక్షల రూపాయలను మంజూరయ్యాయి. 35వ డివిజన్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ నిర్మాణానికి 1.95కోట్ల రూపాయలు మంజూరయ్యాయి.ఔటర్రింగ్ రోడ్కు 125కోట్లు ఖమ్మం %-% కురవి జాతీయ రహదారి, నాగపూర్ %-% అమరావతి రహదారులను అనుసంధానం చేస్తే ఖమ్మంకు ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పడనున్నది. ఇప్పటికే ఖమ్మం జిల్లాలో వివిధ జాతీయ రహదారులు నిర్మాణం జరుగుతుండగా...ఆయా ప్రాంతాల్లో రింగ్ రోడ్కు అవసరమైన పనులు సైతం జరుగుతున్నాయి. ఖమ్మం %-% కురవి, నాగపూర్ %-% అమరావతి రహదారులను ఖమ్మం రూరల్ మండలం కాజిరాజుగూడెం నుంచి కామంచికల్ వరకు 7కిలోమీటర్ల దూరం వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం చేస్తే ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పడనున్నది. ఇందుకోసం 125కోట్లను రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంజూరు చేసేలా చేశారు. ఈ నిధులతో పనులు పూర్తయితే ఖమ్మం ప్రజలు ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ఔటర్ రింగ్ రోడ్ కల నెరవేరనున్నది.

# కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు

- శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన సిఎం రేవంత్ రెడ్డి
- ఎమ్మెల్యేతో పాటు పలువురు కార్పోరేటర్ల చేరిక

**హైదరాబాద్,జూలై13తెలంగాణ ముచ్చట్లు :** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ బాట పడుతున్నారు. తెలంగాణలో ఎన్నికల ముగిసిన నాటి నుంచి మొదలైన చేరికలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. గ్రేటర్ ఎమ్మెల్యేలు గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పేసి హస్తం పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే దాదాపు ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరగా.. ఆ సంఖ్య మరింత పెరుగుతోంది. శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పుకోగా.. శనివారం మరో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మరోవైపు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు ఇంతటితో ఆగనట్లు కనిపిస్తోంది. మరికొంత మంది కూడా బీఆర్ఎస్‌ను వీడిన వారి బాటలోనే నడుస్తున్నట్లు తెలుస్తోంది. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో గాంధీ చేరారు. ఉదయం 10 గంటలకు జూబ్లిహిల్స్‌లోని సీఎం నివాసంలో ఎమ్మెల్యే... కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అరికపూడి గాంధీతో పాటు పలువురు కార్పోరేటర్లు, నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే ఆదివారంఎమ్మెల్సీ నవీన్ కుమార్ రావు కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. అరికెపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరగా, సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు పలువురు అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో హస్తం పార్టీలో చేరిన భారాస ఎమ్మెల్యేల సంఖ్య 9కి చేరింది. ఇప్పటికే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్, భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరారు. అరికెపూడి గాంధీతో పాటు పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్.. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత వలసలతో హస్తం పార్టీ దూకుడు పెంచింది. ఓ వైపు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల చేరికలతో శాసనసభ, మండలిలో తన బలాన్ని పెంచుకుంటున్న కాంగ్రెస్ అటు జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ లోనూ కార్పొరేటర్లను చేర్చుకుని నగరంపై పట్టు సాధించాలని చూస్తోంది. ఈ క్రమంలోనే పలువురు కార్పొరేటర్లను కాంగ్రెస్ లో చేర్చుకుంటుంది. దీంతో జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ లో బీఆర్ఎస్ కార్పొటర్ల సంఖ్య 56 నుంచి 41 కి చేరింది. జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ లో ప్రస్తుతం కాంగ్రెస్ కార్పొరేటర్లు సంఖ్య 3 నుంచి 25 కు చేరింది. బీజేపీ కార్పొరేటర్ల సంఖ్య 39కి చేరింది.

# కొత్తూరు జంక్షన్ వద్ద ప్రమాదం

## స్కూటీపై వెళుతున్న వ్యక్తి మృతి

**రంగారెడ్డి,జూలై13తెలంగాణ ముచ్చట్లు :** లారీ డ్రైవర్ నిర్లక్షానికి నిండు ప్రాణం బలైంది. రంగారెడ్డి జిల్లా కొత్తూరు వై జంక్షన్ వద్ద ఓ డీసీఎం యూటర్న్ తీసుకుంటున్నది. అదే సమయంలో పైపుల లోడుతో వస్తున్న కంటైనర్ డ్రైవర్ దగ్గరికి వచ్చిన తర్వాత దానిని గమనించాడు. వెంటనే కుడివైపు లారీని తిప్పాడు. దీంతో డీసీఎంను ఢీకొట్టుకుంటూ రోడ్డుకు అవతలివైపు వెళ్లిన కంటైనర్.. కాటన్ లోడుతోవెళ్తున్న మరో లారీని ఢీకొట్టింది. అదే వైపు నుంచి స్కూటీ వైళ్తున్న అంజయ్యపై లారీ పడిపోయింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. స్కూటీ వెనక సీట్‌లో కూర్చున్న మరో వ్యక్తి తీవ్రగా గాయపడ్డాడు. ఈ విషాద ఘటన శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. స్కాప్ డీసీఎం కొత్తూరు టౌన్ నుంచి, వై జంక్షన్ వద్ద హైవేపై యూటర్న్ అవుతుంది. అదే సమయంలో కర్నూల్ నుంచి హైదరాబాద్ వైపు పైపుల లారీ కంటైనర్ ను డ్రైవర్ ప్రహేల్లాద అతివేగంగా నడుపుకుంటూ వచ్చి కుడివైపు టర్న్ చేస్తూ స్కాప్ డీసీఎంను ఢీ కొట్టుకుంటూ హైదరాబాద్ నుంచి కర్నూల్‌కు వెళుతున్న కాటన్ దిమ్మెల లారీని కూడా ఢీకొట్టాడు. లారీ ఎడమవైపు పల్టీ కొట్టింది. అదే వైపు నుంచి స్కూటీ నడుపుకుంటూ వెళ్తున్న పెంజర్ల గ్రామానికి చెందిన కందివనం అంజయ్య పై పడింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించారు. స్కూటీ వెనుక ఉన్న దినేష్‌కు గాయాలు అయ్యాయి.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273







# ఖమ్మం బ్రాండ్ ఇమేజ్ వుండేలా నగర సమగ్ర అభివృద్ధి జరగాలి

## -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం బ్రాండ్ ఇమేజ్ వుండేలా నగర సమగ్ర అభివృద్ధి జరగాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి ఖమ్మం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నగర అభివృద్ధి పై కార్పొరేటర్లు, అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నగరం. అందంగా, పరిశుభ్రంగా, అందరికి ఆమోదయోగ్య%శీ%గాఉ ండాలన్నారు. విద్య, వైద్యం, ప్రశాంతత ఉంటుందని అన్ని వర్గాలకు భరోసా కలగాలన్నారు. నగరానికి అండర్ గ్రౌండ్ డ్రయినేజి సాధిస్తానన్నారు. నగరంలో మంచి గాలి, సురక్షిత త్రాగునీరు, మంచి రోడ్లు, మంచి వాతావరణం కల్పించాలన్నారు. ఇండ్లు నిర్మించుకొని, ఇంకనూ ఇంటి నెంబర్లు లేని ఇండ్లకు నిబంధనల మేరకు ఇంటి నెంబర్లు ఇవ్వాలన్నారు. పనులకు అధికారులు వెంటనే స్పందించాలని, వారి పరిధిలోని పనులు వెంటనే పూర్తి చేయాలని ఆయన తెలిపారు. వర్షాకాలం కనుక శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రోడ్లు, వీధులు పరిశుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని, డ్రయినేజ్ లు ఎక్కడా బ్లాక్ కాకుండా, నీరు నిల్వకుండా వుండేలా చూడాలన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండ చూడాలని, పైప్ లైన్ లీకేజీలు ఉంటే, వెంటనే నియంత్రించాలని, సరఫరా సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. మీడియన్స్ లో, రోడ్ల కిరువైపుల మంచి మొక్కలు నాటాలని, మొక్కలు నాటేటప్పుడు పైన కరంట్ తీగలు, ముందు ముందు ఇబ్బందులు తలెత్తకుండా వుండేలా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. రోడ్ల వెడల్పుపై దృష్టి పెట్టాలన్నారు. రోడ్ల వెడల్పుతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. రోడ్ల వెడల్పుకు ప్రజలను ఒప్పించాలన్నారు. వాహనాలు ఖమ్మం నగరంలోకి రాకుండా, హైదరాబాద్ తరహాలో అమరావతి– దేవరాంపల్లి రింగ్ రోడ్ నిర్మాణం చేపడతామన్నారు. రోడ్లన్నీటికి సర్వీస్ రోడ్ల ఏర్పాట్లు చేస్తామన్నారు. వర్షాకాలం తర్వాత నగరంలో శాశ్వత పనులపై కార్యాచరణ చేయాలన్నారు. అసెంబ్లీ తర్వాత ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటుచేసి, నగర అభివృద్ధికి చేయాల్సిన పనులకు కార్యరూపం తెస్తానన్నారు. ఈ మూడు నెలలు తాత్కాలిక ఏర్పాట్లతో ప్రజలకు త్రాగునీరు, విద్యుత్, శానిటేషన్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, నగర అభివృద్ధికి ప్రగతి ప్రణాళిక చేయాలన్నారు. ఆదాయం పెంపుకు ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్తి, వాణిజ్య, నీటి పన్నుల వసూలు వంద శాతం జరగాలన్నారు. టౌన్ ప్లానింగ్ ద్వారా లే అవుట్ అనుమతుల నుండి ఆదాయం పెంచుకోవాలన్నారు. అనుమతి లేకుండా, అనుమతుల విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై ముందస్తుగా హెచ్చరికలు చేస్తే, సర్దుబాటు చేసుకుంటారని కలెక్టర్ తెలిపారు. చెత్త సేకరణ సమర్థవంతంగా చేయాలన్నారు. ప్రజల సమస్యలపై స్పందించి, మెరుగైన సేవలు అందించాలన్నారు. సమీక్ష లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, శానిటేషన్ ప్రణాళిక చేసినట్లు, వార్డుల వారిగా కార్పొరేటర్లకు అందజేయనున్నట్లు తెలిపారు. ఏబిసి కేంద్రం ద్వారా త్వరలో కుక్కల జనాభా నియంత్రణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జేసిబి, ట్రాక్టర్, పరికరాల మరమ్మత్తులు చేపట్టి, పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెస్తామన్నారు. అంతకుముందు నగరపాలక సంస్థ కు మంత్రి హెూదాలో వచ్చిన మంత్రిని మేయర్, కార్పొరేటర్లు సన్మానించారు. సమీక్షలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, ఎలక్ట్రిసిటీ ఎస్ఇ సురేందర్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల కోసం కొట్లాడి..వాయిదా వేయమంటారా

## -ఇదంతా కొన్ని రాజకీయ పార్టీలు ఆడిస్తున్న డ్రామా -ఇకనుంచి ఏటా జాబ్ క్యాలెంటర్ ప్రకటిస్తాం -ఇంజనీరింగ్ కాలేజీలు నైపుణ్యాలపై దృష్టి సారించాలి -ఈయేటి నుంచే రెగ్యులర్‌గా ఫీజు రియంబర్స్‌మెంట్ -త్వరలోనే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం -గత పాలకుల కృషితో ఐటి,ఫార్మా రంగంలో నంబర్‌వన్ స్థానం -జెఎన్‌టియూలో క్వాలిటీ ఇంజనీరింగ్ సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూలై13తెలంగాణ ముచ్చట్లు :**పదేళ్లు ఉద్యోగాల కోసం కొట్లాడిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే.. రాజకీయ శక్తులు, కొన్ని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు ఇప్పుడు పరీక్షల వాయిదా కోసం రెచ్చగొడుతున్నాయని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఈ క్రమంలో కొందరు ఆమరణ దీక్షలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పరీక్షలు వాయిదా వేస్తే విద్యార్థులకే తీవ్ర నష్టం జరుగుతుందని వివరించారు. గ్రూప్ వన్‌లో వన ఈస్ట్ వంద చేయాలన్న డిమాండ్‌ను అంగీకరించడానికి అభ్యంతరం లేదని, కానీ ఈ ప్రక్రియ చేపట్టగానే కోర్టు నోటిఫికేషనే కొట్టేస్తుందని అన్నారు. ఇది నిరుద్యోగ యువత గుర్తించాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే జాబ్ క్యాలెండర్‌ను తీసుకుని రాబోతున్నా మని రేవంత్‌రెడ్డి అన్నారు. యూపీఎస్సీ తరహాలో ప్రతీ ఏటా క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. జేఎన్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన క్వాలిటీ విద్యపై జరిగిన సదస్సులో ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ విద్యపై విద్యాసంస్థల యాజమాన్యాలతో ఇంటరాక్షన్ ఏర్పాటు చేశారు. పుస్తకాల్లో చదువులకు, బయట మార్కెట్ లో సమాజానికి ఏమాత్రం పొంతన లేకుండా ప్రస్తుతం అకాడమిక్ సిలబస్‌లు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతి ఏటా లక్షల మంది ఇంజనీరింగ్ స్టూడెంట్లు పట్టాలు తీసుకుంటున్నారే తప్ప.. వారిలో పనితనం ఉండట్లేదని ఆయన అన్నారు. అంటే ఏటా లక్షమంది నిరుద్యోగులు వస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాల విద్యార్థులతో పోటీ పడే విధంగా టెక్నికల్ కోర్సులు సిలబస్ మారాలని రేవంత్ రెడ్డి కోరారు. ప్రభుత్వానికి భేషజాలు లేవు,నిరుద్యోగులకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. నోటిఫికేషన్ల ప్రకారమే ప్రభుత్వం పరీక్షల నిర్వహణ ఉంటుందని అన్నారు. విద్యాసంస్థలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారకూడదు అనేదే మా ప్రభుత్వ విధానమని వివరించారు. ప్రపంచంలో అద్భుతాలు సృష్టించేది ఇంజనీర్లు మాత్రమేనని... సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులను ప్రస్తుతం కాలేజీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంక్షేమమే ఫస్ట్ ప్రియారిటీగా ఉందని ఆ తర్వాతే అభివృద్ధి అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఏఐ సమ్మిట్ హైదరాబాద్ - 2024 లోగోను విడుదల చేశారు.ఇంజనీరింగ్ కాలేజీలు అంటే నిరుద్యోగులను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలుగా ఉండకూడదని సిఎం సూచించారు. గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించలేదని.. ఈ అకాడమిక్ ఈయర్ నుంచి బకాయిలు లేకుండా ఫీజు రీయింబర్స్ చెల్లిస్తామన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ తీసుకొచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో నాడు ఐడిపిఎల్‌ను ఇందిరా గాంధీ పెట్టడం వల్లే నేడు ఫార్మారంగం అభివృద్ధి చెందిందన్నారు. ఆ తరవాత హైదరాబాద్‌లో ఫార్మా రంగం బాగా అభివృద్ధి చెంది, కోవిడ్ వ్యాక్సిన్ ఉత్పత్తి చేసే స్థాయికి ఎదిగామని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశానికి అత్యంత అవసరమైంది సివిల్ ఇంజినీరింగ్. కొన్ని కళాశాలల్లో సివిల్ ఇంజినీరింగ్‌ను లేకుండా చేసే విధంగా ప్రణాళికలు



చేస్తున్నారు. కళాశాలల్లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులను కచ్చితంగా నడపాలి. ఈ కోర్సులు లేకపోతే దేశం ప్రమాదాన్ని ఎదుర్కొంటుందని హెచ్చరించారు. గత సీఎంలు తీసుకున్న విధానాల వల్ల మనం ఐటీ, ఫార్మా రంగాల్లో ముందున్నాం. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని కోర్సులు ఉండాలి. ఫార్మా, ఐటీ తర్వాత ఏఐ ప్రపంచాన్ని నడిపించబోతోంది. రాష్ట్రంలోని కళాశాలల్లో ఏఐకి సంబంధించిన కోర్సు ప్రవేశపెట్టాలి. ప్రభుత్వం కూడా అందుకు ప్రోత్సహిస్తుంది. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అటానమస్ హోదా ఇస్తాం. ప్రపంచంతోనే పోటీ పడే విధంగా మనం తయారు కావాలి. మా ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోంది. అందుకోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది' అని సీఎం వివరించారు. 2030 నాటికల్లో ఐటీ రంగంలో కర్ణాటకని అధిగమిస్తామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో ఏఐ సిటీని నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. మంచి సలహాలు ఇస్తే అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని శ్రీధర్ బాబు విద్యావేత్తలను కోరారు. రాబోయే రోజుల్లో సాఫ్ట్ వేర్ రంగంలో మనమే ముందుంటామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. జేఎన్‌టీయూ వీసీ బుర్రా వెంకటేశం, ఇంజినీరింగ్ కాలేజీల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

# ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో నిరుద్యోగుల ధర్నా

**హైదరాబాద్,జూలై13తెలంగాణ ముచ్చట్లు :** నిరుద్యోగ యువత భగ్గుమన్నారు. హైదరాబాద్ అశోక్‌నగర్‌లో భారీ ధర్నాకు దిగారు. రోడ్డును దిగ్భందం చేశారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు తమ పోరాటం కొనసాగుతోందని నిరుద్యోగులు తేల్చిచెప్పారు. ఈ సందర్భంగా నిరుద్యోగులు మాట్లాడుతూ.. తమ వెనుకాల ఏ రాజకీయ పార్టీ లేదని స్పష్టం చేశారు. కావాలని కొందరు సీఎం రేవంత్ రెడ్డికి తప్పుడు సమాచారం అందిస్తున్నారని పేర్కొన్నారు. గ్రూప్ -1 మెయిన్స్‌కు 1:100 పిలవాలి.. దాంతో పాటు గ్రూప్-2, 3 పోస్టులను పెంచాలి. డీఎస్సీని మూడు నెలల పాటు వాయిదా వేసి 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. అశోక్‌నగర్‌లో ధర్నా చేస్తూనే ఓ నిరుద్యోగ యువతి స్పృహ కోల్పోయారు. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని ఆమె ధ్వజమెత్తారు. ధర్నాలు చేసి అలసిపోతున్నామని చనిపోయే పరిస్థితి ఏర్పడినా కూడా ఈ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని ఆ యువతి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సినీ నటులపై వ్యక్తిగత దాడి

## - అసహ్యంగా విమర్శలతో ప్రసారాలు
## - ఐటు యూ ట్యూబ్ ఛానెళ్లను మూసేయించిన' మా '

**హైదరాబాద్,జూలై13తెలంగాణ ముచ్చట్లు :** నటులు, వారి కుటుంబ సభ్యులే లక్ష్యంగా వ్యక్తిగత విమర్శలు, అసత్య వార్తలను పోస్ట్ చేస్తున్న ఐదు యూట్యూబ్ ఛానళ్లను రద్దు చేయించినట్లు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ మా తెలిపింది. ఇది ఆరంభం మాత్రమేనని, భవిష్యత్‌లో ఇలాంటి ఛానళ్లపై చర్యలు కొనసాగుతాయని ఎక్స్‌వేదికగా పోస్ట్ చేసింది. జస్ట్ వాచ్ బీబీసీ, ట్రోల్స్ రాజా, బచినా లలిత్, హైదరాబాద్ కుర్రాడు, ఎక్స్‌వైజెడ్ఎడిట్007 యూట్యూబ్ ఛానళ్లు రద్దు చేసిన జాబితాలో ఉన్నాయి. హీరోహీరోయిన్లను విమర్శిస్తూ చేసిన వీడియోలను, కామెంట్లను 48గంటల్లో తొలగించాలంటూ డిజిటల్ కంటెంట్ క్రియేటర్స్‌కు 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు ఇటీవల విజ్ఞప్తి చేశారు. ట్రోలింగ్ వీడియోలను డిలీట్ చేయకపోతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల ఓ తండ్రి-కుమార్తెపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ వీడియో పోస్ట్ చేసిన యూట్యూబర్లపై విష్ణు మండిపడ్డారు. మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే ఊరుకోబోమన్నారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను విడుదల చేశారు. 'ట్రోలింగ్ వీడియోలు చేసే వారికి, అసభ్యకరమైన వీడియోలు చేసే వారికి ఒక 48 గంటలు మాత్రమే సమయం ఇస్తున్నా. దయచేసి అలాంటి వీడియోలన్నీ తక్షణమే తొలగించండి. ఒకవేళ మీరు తొలగించకపోతే సైబర్ సెక్యూరిటీకి ఫిర్యాదు చేస్తాం.అలాగే మీ యూట్యూబ్ ఛానళు బ్యాన్ అయ్యేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ తరపున ఈ మేరకు మేము అప్పీల్ చేస్తున్నాం.

# కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు

- శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన సిఎం రేవంత్ రెడ్డి
- ఎమ్మెల్యేతో పాటు పలువురు కార్పోరేటర్ల చేరిక

హైదరాబాద్,జూలై13తెలంగాణ ముచ్చట్లు : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ బాట పడుతున్నారు. తెలంగాణలో ఎన్నికల ముగిసిన నాటి నుంచి మొదలైన చేరికలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. గ్రేటర్ ఎమ్మెల్యేలు గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పేసి హస్తం పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే దాదాపు ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరగా.. ఆ సంఖ్య మరింత పెరుగుతోంది. శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పుకోగా.. శనివారం మరో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మరోవైపు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు ఇంతటితో ఆగనట్లు కనిపిస్తోంది. మరికొంత మంది కూడా బీఆర్ఎస్‌ను వీడిన వారి బాటలోనే నడుస్తున్నట్లు తెలుస్తోంది. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో గాంధీ చేరారు. ఉదయం 10 గంటలకు జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఎమ్మెల్యే... కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అరికపూడి గాంధీతో పాటు పలువురు కార్పోరేటర్లు, నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే ఆదివారంఎమ్మెల్సీ నవీన్ కుమార్ రావు కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. అరికెపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరగా, సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు పలువురు అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో హస్తం పార్టీలో చేరిన భారాస ఎమ్మెల్యేల సంఖ్య 9కి చేరింది. ఇప్పటికే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్, భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరారు. అరికెపూడి గాంధీతో పాటు పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్.. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత వలసలతో హస్తం పార్టీ దూకుడు పెంచింది.ఓవైపు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల చేరికలతో శాసనసభ,మండలిలో తన బలాన్ని పెంచుకుం టున్న కాంగ్రెస్ అటు జీహెచ్ఎంసీ కౌన్సిల్ లోనూ కార్పొరేటర్లను చేర్చుకుని నగరంపై పట్టు సాధించాలని చూస్తోంది. ఈ క్రమంలోనే పలువురు కార్పొరేటర్లనుకాంగ్రెస్‌లో చేర్చుకుంటుంది.దీంతో జీహెచ్ ఎంసీ కౌన్సిల్ లో బీఆర్ఎస్ కార్పొటర్ల సంఖ్య 56 నుంచి41కి చేరింది. జీహెచ్ఎంసీ కౌన్సిల్ లో ప్రస్తుతం కాంగ్రెస్ కార్పొరేటర్లు సంఖ్య 3 నుంచి 25 కు చేరింది. బీజేపీ కార్పొరేటర్ల సంఖ్య 39కి చేరింది.

# కొత్తూరు జంక్షన్ వద్ద ప్రమాదం

## స్కూటీపై వెళుతున్న వ్యక్తి మృతి

రంగారెడ్డి,జూలై13 : లారీ డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైంది. రంగారెడ్డి జిల్లా కొత్తూరు వై జంక్షన్ వద్ద ఓ డీసీఎం యూటర్న్ తీసుకుంటున్నది. అదే సమయంలో పైపుల లోడుతో వస్తున్న కంటైనర్ డ్రైవర్ దగ్గరికి వచ్చిన తర్వాత దానిని గమనించాడు. వెంటనే కుడివైపు లారీని తిప్పాడు. దీంతో డీసీఎంను ఢీకొట్టుకుంటూ రోడ్డుకు అవతలివైపు వెళ్లిన కంటైనర్.. కాటన్ లోడుతోవెళ్తున్న మరో లారీని ఢీకొట్టింది. అదే వైపు నుంచి స్కూటీ వైళ్తున్న అంజయ్యపై లారీ పడిపోయింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. స్కూటీ వెనక సీట్‌లో కూర్చున్న మరో వ్యక్తి తీవ్రగా గాయపడ్డాడు. ఈ విషాద ఘటన శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. స్కాప్ డీసీఎం కొత్తూరు టౌన్ నుంచి, వై జంక్షన్ వద్ద హైవేపై యూటర్న్ అవుతుంది. అదే సమయంలో కర్నూల్ నుంచి హైదరాబాద్ వైపు పైపుల లారీ కంటైనర్ ను డ్రైవర్ ప్రహ్లాద అతివేగంగా నడుపుకుంటూ వచ్చి కుడివైపు టర్న్ చేస్తూ స్కాప్ డీసీఎంను ఢీ కొట్టుకుంటూ హైదరాబాద్ నుంచి కర్నూల్‌కు వెళుతున్న కాటన్ దిమ్మెల లారీని కూడా ఢీకొట్టాడు. లారీ ఎడమ వైపు పల్టీ కొట్టింది. అదే వైపు నుంచి స్కూటీ నడుపుకుంటూ వెళు_తున్న పెంజర్ల గ్రామానికి చెందిన కందివనం అంజయ్య పై పడింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించారు. స్కూటీ వెనుక ఉన్న దినేష్‌కు గాయాలు అయ్యాయి. అలాగే కంటైనర్ డ్రైవర్ ప్రహ్లాద కూడా గాయపడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కొత్తూరు సీఐ నరసింహారావు తెలిపారు.

# 80 ఏళ్ల ముసలావిడకు పెన్షన్ వాపస్ నోటీసులు

## కాంగ్రెస్ సర్కార్‌వి వింత చేష్టలు అంటూ కెటిఆర్ ట్వీట్



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : జులై 13 : హామీల అమలు, సంక్షేమ పథకాలు ఇవ్వడం పక్కనపెట్టి.. ఇతర పార్టీల నేతల్ని చేర్చుకోవడంపైనే సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఫోకస్ చేస్తున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడినట్టు తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ సెటైర్స్ పేల్చారు. తాము వస్తే కొత్తగా అనేక పథకాలు ఇస్తామని, ఇదివరకే ఉన్న సంక్షేమ పథకాలకు వచ్చే డబ్బును పెంచుతామని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్దిదారుల నుండి సొమ్మును వెనక్కి తీసుకుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో లబ్దిదారుల నుండి సొమ్మును వెనక్కు రాబట్టే వింత చేష్టలు కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుపెట్టిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏవో కారణాలు చెబుతూ వేలాది మంది ఆసరా పెన్షన్ లబ్ధిదారుల నుండి డబ్బును ప్రభుత్వానికి వెనక్కు పంపాలని నోటీసులు ఇస్తోందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన 80 ఏళ్ల ముసలమ్మ దాసరి మల్లమ్మకు ఆసరా పెన్షన్ కింద వచ్చిన ఒక లక్షా రూ.72 వేలు వెనక్కు కట్టాలని నోటీసులు ఇచ్చారు. ఒంటరి మహిళ, పక్షవాతంతో బాధపడుతూ ఉన్న ఇలాంటి వృద్ధుల నుంచి గతంలో కేసీఆర్ సర్కారు ఇచ్చిన ఆసరా పెన్షన్ సొమ్మును తిరిగి లాక్కోవడానికి రేవంత్ సర్కార్ ప్రయత్నించడం అమానవీయ వైఖరికి నిదర్శనం. కనుక వెంటనే పేదల మీద ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గపు చర్యలు మానుకోవాలి. లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలే తిరగబడతారు' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# తిరుమలకు పోటెత్తిన భక్తులు - శ్రీవారి దర్శనం కోసం 30 గంటల సమయం

తిరుమల,జూలై13 : శ్రీవారి దర్శనానికి తిరుమలలో భక్తుల రద్దీ శనివారం పెరిగింది. భారీగా భక్తులు తరలి రావడం, ఉచిత సర్వదర్శనం టైమ్ స్లాట్ లేని భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోయి రింగు రోడ్డు మీదుగా అక్టోపస్ భవనం వరకు దాదాపు 3 కిలోమీటర్ల వరకు క్యూలైన్లు బారులుదీరాయి. వీరికి శ్రీవారి దర్శనం కోసం 30 గంటల సమయం పడుతుందని తితిదే ప్రకటించింది. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు తాగునీరు, అన్నప్రసాదాలను సిబ్బంది అందిస్తున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. తితిదే భద్రతాధికారులు, అధికారులు ఎప్పటికప్పుడు క్యూలైన్లను పర్యవేక్షిస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ రద్దీ ఆదివారం వరకు కొనసాగే అవకాశం ఉంది.

# ఒడిషాలో ప్రమాదానికి గురైన హైదరాబాద్ బస్సు

హైదరాబాద్,జూలై13తెలంగాణ ముచ్చట్లు : హైదరాబాద్ నుంచి యాత్రికులతో బయలుదేరి ఒడిశా వెళ్లిన ఓ బస్సు ప్రమాదానికి గురైంది. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ పాతబస్తీలోని ఛత్రినాక ప్రాంతానికి 23 మంది తీర్థయాత్ర నిమిత్తం ఒడిశా వెళ్లారు. బరంపురం సమీపంలో వీరు ప్రయాణిస్తున్న బస్సును మరో ట్రావెల్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మృతులను ఉదయ్‌సింగ్, క్రాంతిభాయ్, ఉప్పలయ్యగా గుర్తించారు. మరో 20 మందికి గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం

- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి
- సర్వజన వైద్యశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా






నంద్యాల,తెలంగాణ ముచ్చట్లు జులై 13 : ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్య సిబ్బందిని ఆదేశించారు. శనివారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని పలు వార్డులను కలియతిరిగి రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలిస్తూ వైద్యాధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో పాటు అత్యవసరమైన మందులను కూడా సరఫరా చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. యంసిహెచ్ బ్లాక్ లో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కరించాల్సిన సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. హాస్పిటల్ లోని పలు వార్డులను తనిఖీ చేస్తూ సంబంధిత విభాగాల డాక్టర్లను అడిగి సమస్యలపై ఆరా తీశారు. తన స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలపై నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ డాక్టర్లను సూచించారు. ఆక్సిజన్ సప్లై, ఓ.పి లో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, కూర్చునే ప్రదేశాలు, కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ఎంసిహెచ్ బ్లాకు, క్యాజువాలిటీ, ఔట్ పేషంట్, ఇన్ పేషెంట్, లేబర్ రూమ్, ఎస్ఎన్సియు తదితర విభాగాలను పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మారై, ఎక్సరే, సీటీ స్కాన్ లు రోజుకు ఎన్ని చేస్తారనే విషయంపై ఆరా తీసి రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రి తనిఖీలో భాగంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై పేషంట్స్ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో ఆపరేషన్ కు అవసరమైన వైద్య పరికరాలను ఆస్పత్రి అభివృద్ధి నిధి నుండి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ మెడికల్ సూపరిండెంట్ డా.వరప్రసాద్ ను ఆదేశించారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీకి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపాలన్నారు. జిల్లా నలుమూలల నుండి డాక్టర్లపై ఎంతో నమ్మకంతో వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించి వారిని ఆదుకోవాలని డాక్టర్ల కు సూచించారు. ప్రభుత్వ సరోజన వైద్యశాలకు ప్రతిరోజు 1200 నుండి 1400 వరకు పేషెంట్లు రావడం జరుగుతుందని... తగినంత మేర సౌకర్యాలు లేవని సూపర్డెంట్ కలెక్టర్ కు నివేదించారు. వైద్యుల కొరత తక్కువగా ఉందని కార్డియాలజిస్ట్, సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల కొరత ఉందని కలెక్టర్ కు వివరించారు. ఈ తనిఖీలో డిసిహెచ్ఎస్ డా. జఫరుల్లా, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసగించిన షాదాబ్ అలాం

హైదరాబాద్,జూలై13తెలంగాణ ముచ్చట్లు : భారత్‌కు చెందిన నిరుద్యోగ యువతను ఉద్యోగం పేరుతో కాంబోడియా పంపించి మోసాలు చేయిస్తోన్న కీలక నిందితుడిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అరెస్టు చేశారు. ఢిల్లీలో షాదాబ్ అలాంను అరెస్టు చేసిన పోలీసులు నగరానికి తీసుకొచ్చి నాంపల్లి కోర్టులో హాజరుపర్చారు. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించగా చంచల్‌గూడ జైలుకు తరలించారు. సిరిసిల్లకు చెందిన బాధితుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సిరిసిల్ల పోలీసులు గతంలో ఏజెంట్ సాయిప్రసాద్, ఢిల్లీకి చెందిన మరో ఏజెంట్ అన్సారీని అరెస్టు చేశారు. దుబాయ్‌లో ఉండి చైనీయులకు సహకరిస్తున్న షాదాబ్ ఢిల్లీకి వచ్చినట్టు తెలుసుకుని అరెస్టు చేశారు. దుబాయ్‌లో ఉంటున్న షాదాబ్.. కాంబోడియా దేశంలో చైనీయుల కోసం పనిచేస్తున్న దీపు అనే వ్యక్తికి ఏజెంటుగా ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. చాలా మంది యువతను మోసం కాంబోడియా పంపినట్టు గుర్తించారు. మే 16న సిరిసిల్ల పీఎస్‌లో నమోదైన ఈ కేసు సైబర్ సెక్యూరిటీ బ్యూరోకి బదిలీ అయింది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# ఉప ఎన్నికల ఫలితాల్లో బిజెపికి భంగపాటు

## - 13 స్థానాల్లో కేవలం 2 స్థానాలకే బిజెపి పరిమితం

## - 11 స్థానాల్లో ఇండియా కూటమి అభ్యర్థుల విజయం

న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు జులై 13 : వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపికి భంగపాటు జరిగింది. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి గట్టి పోటీ ఇచ్చిన ఇండీ కూటమి ఈనెల 10న జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లోనూ అదే స్థాయిలో పోటీ ఇచ్చింది. మొత్తం 7 రాష్ట్రాల్లో 13 స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. వాటి ఫలితాలు వెలువడ్డాయి. ఇండీ కూటమి 10 సీట్లు గెలుచుకుంది. అటు బీజేపీ మాత్రం కేవలం రెండు స్థానాలకే పరిమితమైంది. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, వెస్ట్ బెంగాల్, బిహార్, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో ఈ ఉప ఎన్నికలు జరిగాయి. ఇండీ కూటమిలోని పార్టీలైన కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్,డీఎమ్‌కే, ఆప్ అభ్యర్థులు ఈ ఎన్నికల బరిలో దిగి విజయం సాధించారు. ఇలా బీజేపీకి మరోసారి ఈ కూటమి షాక్ ఇచ్చింది. రాష్ట్రాల వారీగా చూసుకుంటే పంజాబ్‌లోని జలంధర్‌లో గెలవడం ఆప్‌కి చాలా కీలకమైంది. ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌కే ఇది ఓ పరీక్ష లాంటిది. అంత కీలకమైన నియోజకవర్గంలో 23 వేల ఓట్ల మెజార్టీతో ఆప్ అభ్యర్థి విజయం సాధించారు. ఇక పశ్చిమ బెంగాల్‌లో నాలుగు చోట్ల ఎన్నికలు జరగ్గా అన్ని చోట్లా తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. బీజేపీ వెనకబడిపోయింది. తొలిసారి ఎన్నికల బరిలోకి దిగిన హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు సతీమణి కమ్లేశ్ ఠాకూర్ విజయం సాధించారు. డెహ్రా నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. మరో చోట కూడా కాంగ్రెస్ గెలిచింది. తమిళనాడులో విక్రవంది నియోజకవర్గంలో డిఎంకె అభ్యర్థి విజయం సాధించారు. ఉత్తరాఖండ్‌లో బద్రినాథ్‌తో పాటు మంగళూర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయ పతాకం ఎగరేసింది. ఈ రెండు చోట్లా బీజేపీ వెనకబడింది. అటు బిహార్‌లో జేడీయూ అభ్యర్థి ముందు ఆధిక్యంలో ఉన్నప్పటికీ ఆ తరవాత స్వతంత్ర అభ్యర్థి లీడ్‌లోకి వచ్చారు. ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు కొనసాగింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తరవాత వెలువడుతున్న ఫలితాలు కావడం వల్ల ఉత్కంఠ పెరిగింది. పైగా బీజేపీ గ్రాఫ్ పడిపోయిందన్న వాదనలు వినిపిస్తున్న సమయంలోనే ఇలాంటి ఫలితాలు రావడం మరింత కీలకంగా మారింది. మెజార్టీ స్థానాల్లో ప్రతిపక్ష కూటమి అభ్యర్థులే విజయం సాధించడం ఆ పార్టీలకు మరింత జోష్ ఇచ్చింది.

# వర్షాకాలంలో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి









బాపట్ల, తెలంగాణ ముచ్చట్లు : జులై 13 : వర్షాకాలంలో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. తీర ప్రాంతాలలో ఇటీవల మృతుల సంఖ్య పెరగడంతో జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నగంజాం మండలం మోటపల్లి గ్రామం రుద్రమంబాపురం, నిరీక్షణగిరి, వేటపాలెం మండలం కటారివారిపాలెం గ్రామం, చీరాల మండలం చీరాల బీచ్, బాపట్ల మండలం సూర్యలంక బీచ్ లలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. సముద్రంలోకి వెళ్లే మత్స్యకారులు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. బీచ్ లలో భద్రత మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు. సముద్రంపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులతో మాట్లాడారు. వారి జీవన శైలి, మత్స్య వేటలో ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేటకు అవసరమైన బోట్లు, ఇతర పరికరాలపై ఆరా తీశారు. మత్స్యకారుల జీవన స్థితిగతులు, గ్రామంలో మౌలిక సదుపాయాలపై వివరాల అడిగి తెలుసుకున్నారు. వేట సమయంలో వలలు వేసినప్పుడు చెన్నై రాష్ట్రానికి చెందిన బోట్లు అక్రమంగా జొరబడి వలలు తెంపుకుని వెళ్తున్నాయని, దీంతో తీవ్రంగా నష్టపోతున్నామని మత్స్యకారులు ఆయనకు వివరించారు. కొన్ని సందర్భాలలో వేటకు వెళితే వచ్చే చేపలు, రొయ్యలతో భోజనానికి కూడా చాలడం లేదని తెలిపారు. వేటకు వెళ్లిన సమయంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా గ్రామంలోని వారు గాకుండా పర్యాటకులు ఎవరైనా సముద్రంలో స్నానాలు చేయడానికి వస్తే జాగ్రత్తలు పాటించాలన్నారు. సముద్రంలో లోతుగా వెళ్లకుండా వారికి అవగాహన కల్పించాలని మత్స్యకారులకు సూచించారు. తీరంలో మద్యం తాగడం, అదే క్రమంలో సముద్రంలోకి వెళ్తున్నట్లు గుర్తిస్తే మత్స్యకారులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మోటుపల్లి రుద్రమంబాపురంలోని వీరభద్రాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రాచీన కాలంనాటి వీరభద్రాలయంలో పూజలు చేశారు. పురావస్తుశాఖ అధికారులు భద్రపరిచిన శిలాఫలకాలను పరిశీలించారు. తదుపరి ఆ గ్రామంలో మత్స్యకారులతో కలెక్టర్ మాట్లాడారు. పిల్లలకు పాఠశాల లేదని, తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. విద్యుత్ స్తంభాల నిర్మాణ సమయంలో పైపులైన్లు దెబ్బ తిని తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని ఫిర్యాదు చేశారు. తుపాను షెల్టర్ లేదని, ఒకటి నుంచి ఐదు తరగతుల వరకు పాఠశాల లేక ఇబ్బందులు పడుతున్నామని మత్స్యకారులైన రాణమ్మ, విజయలు కలెక్టర్ కు వివరించారు. ఆయన వెంట చీరాల ఆర్డిఓ సూర్యనారాయణరెడ్డి, బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, త తహసిల్దారులు, తదితరులు ఉన్నారు.

# చంద్రబాబుకు ఉన్న పవర్ వల్లనే రిఫైనరీ

## - తెలంగాణకు మొండిచేయి చూపిన కేంద్రం

## - ఎమ్మెల్యేలు పార్టీ మారినంత మాత్రాన ఒరిగేదేమీ లేదు

## - మాజీ ఎంపి వినోద్ కుమార్ విమర్శలు



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు,జూలై 13 : 8 మంది ఎంపీలను గెలిపించినా బీజేపీ తెలంగాణ ప్రజలకు మొండి చేయి చూపిస్తోందని మాజీ ఎంపి , బిఆర్ఎస్ నేత వినోద్ కుమార్ విమర్శించారు. తెలంగాణకు కేంద్రం ఐటీఐఆర్ ఇవ్వలేదని.. కేసీఆర్ కొత్తగా జిల్లాలు ఏర్పాటుచేస్తే ఒక్క నవోదయ విద్యాలయం కూడా ఇవ్వలేదని బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ విమర్శించారు. ఎన్నికల తర్వాత బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాజకీయాల గురించి తప్ప రాష్ట్ర అభివృద్ధిపై ఒక్క చర్చ లేదని అన్నారు. ఏపీకి ఆయిల్ రిఫైనరీ ఇచ్చినట్లుగానే.. తెలంగాణకు విభజన చట్టంలో పేర్కొన్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌లో గెలిచి వేరే పార్టీలో చేరుతున్న వాళ్లను చూసి బాధ పడాల్సిన పనిలేదని మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ అన్నారు. వాళ్లు అప్పుడు అభివృద్ధి కోసమే బీఆర్ఎస్‌లో చేరుతున్నామని చెప్పారని.. ఇప్పుడు కూడా అదే చెప్పి పార్టీ మారుతున్నారని విమర్శించారు. పార్టీలు మారే ఎమ్మెల్యేలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వాళ్లు తిరిగి వస్తామంటే ప్రజలు రానివ్వరని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. త్వరలోనే పార్టీ సమావేశాలు పెట్టుకుందామని.. కొత్తతరం నేతలను కేసీఆర్ ప్రోత్సహిస్తారని చెప్పారు. బీజేపీకి కేంద్రంలో సొంతంగా మెజారిటీ రాలేదని బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్ అన్నారు. టీడీపీ, జేడీయూ తదితర పార్టీల మద్దతుతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిందని తెలిపారు. ఏపీ విభజన చట్టంలో ఉన్న అంశాలపై ఇటీవల చంద్రబాబు ఢిల్లీ వెళ్లినప్పుడు ప్రధాని మోదీతో మాట్లాడారని చెప్పారు. ఆ తర్వాత విభజన చట్టం షెడ్యూల్ 13లో ఉన్న పెట్రో, కెమికల్, ఆయిల్ రిఫైనరీ హబ్ ఏపీకి ఇస్తున్నట్లుగా ప్రముఖ పత్రికలో వార్తలు వచ్చాయని అన్నారు. ఇదే షెడ్యూల్ 13లో తెలంగాణకు కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఉందని తెలిపారు. పదేళ్లుగా అడుగుతున్నా తెలంగాణకు ఏమీ ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఏపీలో పెట్రో కెమికల్స్ రిఫైనరీ ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని.. మాకు రావాల్సినవి కేంద్రం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నామని బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ తెలిపారు. చంద్రబాబుపై కేంద్రం ఆధార పడింది కాబట్టే ఏపీకి పెట్రో, కెమికల్ హబ్ ఇస్తున్నారని.. ఇక్కడ తెలంగాణపై ఆధారపడలేదు కాబట్టే ఏమీ ఇవ్వడం లేదా అని ప్రశ్నించారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం 30 ఏళ్లుగా పోరాటం జరుగుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అదే మోదీకి ఏపీలో సొంతంగా సీట్లు వచ్చి ఉంటే అక్కడ కూడా ఏమీ ఇచ్చేవాళ్లు కాదని విమర్శించారు. ఏపీలో ప్రాంతీయ పార్టీ గెలిచింది కాబట్టే చంద్రబాబు అడిగినవన్నీ ఇస్తున్నారని అన్నారు.

# ప్రకటనలకే పరిమితం అయిన జీతాల ప్రకటన

## - మోడల్ స్కూల్ టీచర్లకు అందని జీతాలు


## - మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు,జులై 13 : ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఆచరణలో మాత్రం అలసత్వం ప్రదర్శిస్తున్నదని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నమనే మాటలు కేవలం పత్రికా ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నాయని తెలిపారు. మోడల్ స్కూల్ టీచర్లకు గత 7 నెలల నుండి ఏ నెలలో కూడా 1వ తేదీన వేతనాలు చెల్లించకపోవడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిదర్శనం అని మండిపడ్డారు. ఈనెల 13 రోజులు గడిచినప్పటికీ మోడల్ స్కూల్స్ రెగ్యులర్ టీచర్స్ జీతాలు అందక అనేక ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నెల 8వ తేదీన సగం మంది ఉద్యోగులకు మాత్రమే వేతనాలు చెల్లించిన సర్కారు, రంగారెడ్డి, నిజామాబాద్, వనపర్తి, సూర్యపేట, సంగారెడ్డి, సిద్ధిపేట, సిరిసిల్ల, పెద్దపల్లి మొత్తం 8 జిల్లాలో పని చేస్తున్న వెయ్యి మందికి పైగా రెగ్యులర్ టీచర్లకు ఇంకా వేతనాలు చెల్లించలేదు. వీరితో పాటు మోడల్ స్కూల్స్‌లో పని చేసే ఔట్ సోర్సింగ్, హవర్లీ బేస్డ్ టీచర్స్ (ఊః÷ు) దాదాపు 2వేల మందికి ప్రభుత్వం వేతనాలు చెల్లించలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులను గౌరవించి ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేసే గెస్ట్ లెక్చరర్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పడం బాధాకరం అని హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి రాగానే రూ. 42 వేల వేతనం చెల్లిస్తామని అభయహస్తం మేనిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్ పార్టీ, వారి ఉద్యోగ భవిష్యత్‌ను దెబ్బతీసేలా కేవలం మార్చి 31 నుంచి జులై 31 వరకే కొనసాగింపు ఉత్తర్వులు



ఇవ్వడం దుర్మార్గం. ఇందులో ఏప్రిల్, మే నెలల్లో సెలవులే ఉండగా, కేవలం జూన్, జులై నెలకు మాత్రమే పొడిగింపు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఈ నిర్ణయం వల్ల గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న1654 మంది గెస్ట్ లెక్చరర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకమయ్యే పరిస్థితి వచ్చింది అని హరీశ్‌రావు తెలిపారు. విద్యాసంవత్సరం మధ్యలో ఉద్యోగాలు నిలిపివేస్తే, ఎలా బతికేది అని లెక్చరర్లు, వారి కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి విద్యాసంవత్సరానికి పొడిగింపు ఉత్తర్వులు ఇచ్చింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. గెస్ట్ లెక్చరర్ల వ్యవస్థను ఎత్తేసేందుకు కుట్ర చేస్తున్నట్లు వారు ఆందోళనలో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం స్పందించి సమస్యలు పరిష్కరించాలి. అభయహస్తం మేనిఫెస్టోలో హామి ఇచ్చినట్లుగా గెస్ట్ లెక్చరర్లకు భరోసా ఇవ్వడంతో పాటు, నెలకు రూ. 42 వేల వేతనం చెల్లించి, విద్యాసంవత్సరం చివరి వరకు ఉద్యోగ కాలాన్ని పొడగించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# సినిమా న్యూస్



# సీనియర్ బ్యూటీ అందాల షో



తెలుగు ప్రేక్షకులకు మంజరి ఫడ్నిస్ సుపరిచితురాలు. సిద్దు ఫ్రమ్ సికాకుళం సినిమా లో హీరోయిన్ గా నటించిన ఈ అమ్మడు ఆ తర్వాత తెలుగు మరియు ఇతర భాష సినిమాల్లో నటించి మెప్పించింది. తెలుగు లో ఈ అమ్మడు ఒకానొక సమయంలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసిన విషయం తెల్సిందే. హీరోయిన్ గా ఈ అమ్మడు ఎంట్రీ ఇచ్చి దాదాపుగా ఇరవై ఏళ్లు కావస్తున్నా కూడా ఇప్పటికి అందం విషయంలో పాతికేళ్ల పడుచు అమ్మాయిలకి పోటీగా నిలుస్తోంది. ఆకట్టుకునే అందాల ఆరబోత ఫోటోలతో రెగ్యులర్ గా ఈ అమ్మడు వైరల్ అవుతూనే ఉంది. తాజాగా మరోసారి తన థైస్ అందాలను చూపిస్తూ క్లీవేజ్ షో చేసిన ఫోటోలను షేర్ చేయడం ద్వారా నెటిజన్స్ స్క్రోల్ చేయలేక పోతున్నారట. చూపు తిప్పనివ్వని ఈ అమ్మడి అందం ను ఫిల్మ్ మేకర్స్ పట్టించుకోవడం లేదా అంటూ కొందరు ప్రశ్నిస్తే.. మరి కొందరు ఈ అమ్మడికి మళ్లీ హీరోయిన్ గా ఛాన్స్ ఇవ్వాలంటున్నారు. హీరోయిన్ గా మంజరి ఫడ్నిస్ చివరగా రెండేళ్ల క్రితం ఒక మరాఠి సినిమాలో నటించింది. ఆ సినిమా తర్వాత కొత్తగా కొన్ని ఆఫర్లు వచ్చినా కూడా లైట్ తీసుకున్నట్లుగా తెలుస్తోంది. మొత్తానికి ఈ అమ్మడి అందాలకు తగ్గట్లుగా ఆఫర్లు రావడం లేదా అనేది తెలియాల్సి ఉంది. సీనియర్ ముద్దుగుమ్మలు ఒక వైపు వెబ్ సిరీస్ లు చేస్తూ మరో వైపు సినిమాల్లో ఐటం సాంగ్స్ చేయడం ద్వారా మంచి పాపులారిటీని సొంతం చేసుకుంటున్నారు. కానీ ఈ అమ్మడు మాత్రం సోషల్ మీడియాకే తన అందాన్ని పరిమితం చేసిందనే వ్యాఖ్యలు కొందరు చేస్తున్నారు.

# బంజారా స్టైల్లో మెరిసిన అంబానీ కోడలు!



అంబానీ ఇంట కోడలిగా అడుగు పెట్టిన రాధికా మర్చెంట్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్ కాదు..టాక్ ఆఫ్ ది వరల్డ్. అంబానీ ఇంట కోడలిగా ఖాయమైన నాటి నుంచి ఎంగేజ్ మెంట్, ప్రీవెడ్డింగ్ వేడుకలు, వివాహం ప్రతీ సందర్భంలోనూ ఫ్యాషన్ పరుగులు పెట్టించింది. ప్రతీసారి ఎంతో అందంగా ముస్తాబైంది. ఇండియా వైడ్ ఉన్న ఫ్యాషన్ డిజైర్లు అంతా ఆమె కోసమే పనిచేసారు. ఆమెని ప్రత్యేకంగా అలంకరించడానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న డిజైనర్లు, స్పెషలిస్టులు ఒకరికొకు పోటీ పడుతూనే ఉన్నారు. ఎంగేజ్ మెంట్ రోజున ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా డిజైన్ చేసిన లెహంగాలో ఆకట్టుకుంది. ఇక ప్రీ వెడ్డింగ్ వేడుకలో గుజరాతీ బ్యూటీని తలపించింది. గాగ్రా చోళీ లెహంగాలో అద్భుతంగా కనిపిం చింది. దీన్ని అనురాధా వకీల్ డిజైన్ చేసారు. ఇక హల్దీ వేడుకలో పూలోం కా చాదర్ స్టైల్ లో అదర గొట్టింది. ఈ దుపట్టాని మల్లెపూల మొగ్గలతో అంచులను బంతిపూలతో తయారు చేయించారు. డిజైనర్ అనామికా ఖన్నా దీన్ని రూపొందించారు. గ్రేస్ లింగ్, రియా కపూర్, జూలియా హక్ మన్ లాంటి విదేశీ డిజైనర్లు రూపొందిచన దుస్తుల్లో రాధిక మర్చంట్ తళుక్కున మెరిసారు. తాజాగా వివాహ వేడుక కోసం ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ తరుణ్ తహిలాయాని రూపొందిచిన మల్టీకలర్ లెహంగాలో మరింత అందంగా కనిపిస్తున్నారు. దీన్ని బంజారా స్టైల్ లెహంగా అంటారు. ఇలాంటి వాటిని డిజైన్ చేయడంలో తరుణ్ స్పెషలిస్ట్. ప్రత్యేకంగా ఓ పెద్ద బోటిక్ నే నిర్వహిస్తున్నారు. ఇందులో రకరకాల డిజైన్స్ అన్ని దేశంలో కేవలం అక్కడ మాత్రమే లభ్యమవుతాయి. పెళ్లి కోసం రాధికా మర్చంట్ ప్రత్యేకంగా తయారు చేయించుకుంది. లెహంగా మ్యాచింగ్ మెడలో మణిహారం, చెవులీలు మరింత అందంగా తీర్చిదిద్దాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది.

# రష్మిక.. ఓ వైపు ట్రెడిషనల్ మరోవైపు గ్లామర్



పాన్ ఇండియా హీరోయిన్ గా తిరుగులేని ఇమేజ్ తో దూసుకుపోతున్న అందాల భామ రష్మిక మందన్న. ఈ బ్యూటీ ప్రస్తుతం పుష్ప ది రూల్ మూవీ చేస్తోంది. ఈ సినిమాలో ఆమె పోర్షన్ కి సంబందించిన సీక్వెన్స్ ఇప్పటికే కంప్లీట్ అయిపోయాయి. గత ఏడాది యానిమల్ సినిమాతో బాలీవుడ్లో రష్మిక మందన సూపర్ సక్సెస్ అందుకుంది. హిందీలో ఆమెకు అది మూడవ చిత్రం. మొదటి రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో ఇవ్వక పోయిన యానిమల్ సెన్సేష నల్ హిట్టుగా నిలిచింది. యానిమల్ తర్వాత హిందీలో రష్మిక మందన్నకి మంచి అవకాశాలు వస్తున్నాయి. ఈ బ్యూటీ సెలక్టివ్ గా సినిమాలను ఎంపిక చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. నెక్స్ట్ రష్మిక మందన్న సినిమాలో లైన్ అప్ చూసుకుంటే విజయ్ దేవరకొండకి జోడీగా రాయలసీమ బ్యాక్ డ్రాప్ మూవీ చేయబోతోంది. అలాగే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కనున్న డ్రాగన్ మూవీలో రష్మికను హీరోయిన్ గా ఖరారు చేసినట్లు తెలుస్తోంది. హిందీలో ఓ యంగ్ హీరోతో మూవీ లైన్ లో ఉంది. ఇవి కాకుండా రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ఫీమేల్ సెంట్రిక్ మూవీ కూడా రష్మిక మందన చేస్తోంది. ఈ మూవీ షూటింగ్ దశలో ఉన్నట్లు సమాచారం. మేగ్జిమమ్ రష్మిక మందన చేతిలో అన్ని పాన్ ఇండియా చిత్రాలే ఉన్నాయి. పుష్ప ది రూల్ మూవీ డిసెంబర్ 6న రిలీజ్ కాబోతోంది. ఈ సినిమా తర్వాత రష్మిక ఇమేజ్ మరింత పెరిగిపోతుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఈ బ్యూటీ 5 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటుంది. ఒక వేళ వరుసగా పాన్ ఇండియా సక్సెస్ లు అందుకుంటే రెమ్యునరేషన్ భారీగా పెంచే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన గ్లామర్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్ స్టాగ్రామ్ లో రష్మికకి 43.6 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. సౌత్ లో అత్యధిక ఫాలోవర్స్ ఉన్న హీరోయిన్ గా రష్మిక మందన్న ఉంది. పాన్ ఇండియా స్టార్ గా మారిన తర్వాత ఆమె ఫాలోవర్స్ పెరిగారు. తాజా గా ఈ బ్యూటీ ఎల్లో కలర్ ట్రెడిషనల్ అవుట్ ఫిట్ తో ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో పంచుకుంది. ఈ ఫోటోలని ఏకంగా 9.78లక్షల మంది లైక్ చేశారు.

# బిగ్‌బాస్ 8 లీక్.. ఆ అందాల యాంకర్ ఇన్



తెలుగు బుల్లి తెర ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న బిగ్ బాస్ సీజన్ 8 కి సంబంధించిన కంటెస్టెంట్స్ ఎంపిక ప్రక్రియ సాగుతోంది. ఇప్పటికే చాలా మంది కంటెస్టెంట్స్ ఫైనల్ అయ్యారు. సోషల్ మీడియా సెలబ్రిటీలతో పాటు బుల్లి తెర మరియు వెండి తెర నుంచి కూడా ఈసారి ఎక్కువ మందిని తీసుకుంటారని తెలుస్తోంది. ఇక ప్రతిసారి బుల్లి తెర యాంకర్ కి ఛాన్స్ ఇస్తూ వస్తున్న బిగ్ బాస్ నిర్వాహకులు ఈసారి ఆ స్థానంను అందాల యాంకర్ వర్షిణి భర్తీ చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. అంతే కాకుండా యూట్యూబర్ గా మంచి పేరు తెచ్చుకుని, ఇంటర్వ్యూలతో ఫేమస్ అయిన నిఖిల్ ను కూడా ఈసారి బిగ్ బాస్ వారు సంప్రదించారట. ఇక బర్రెలక్క, అమృత ప్రణయ్ తో పాటు కుమారీ ఆంటీ కి కూడా ఛాన్స్ దక్కిందనే వార్తలు వస్తున్నాయి. నాగార్జున ఇప్పటికే కొత్త సీజన్ కి సంబంధించిన అగ్రిమెంట్ పై సైన్ చేయడం జరిగింది. మరో వైపు కొత్త సీజన్ కి సెట్ నిర్మాణం కూడా జరుగుతుందని మా టీవీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఆగస్టు చివరి వారం లేదా సెప్టెంబర్ లో బిగ్ బాస్ సీజన్ 8ను ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. కంటెస్టెంట్స్ విషయంలో గత సీజన్ లో మాదిరిగా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సీజన్ 1 తర్వాత మళ్లీ ఆ స్థాయి సక్సెస్ ను సీజన్ 7 దక్కించుకుంది. సీజన్ 7 విజయానికి ప్రధాన కారణం కంటెస్టెంట్స్.. అందుకే ఎంతో మంది ప్రముఖ సెలబ్రిటీలను కొత్త సీజన్ కి తీసుకుంటున్నారని తెలుస్తోంది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com